NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, బుధవారం 02-10-2024 సంపుటి : 15 సంచిక : 96, పేజీలు 13 వెల : 4/-




3 లో..

బుక్ మై షో సిఇఒకు మళ్లీ సమన్లు




3 లో..

79 శాతం కరిగిన ట్విట్టర్ విలువ : ఫిడెలిటీ అంచనా



## కలసికట్టుగా ఉంటే మీ ఇళ్లు సేఫ్

- మీకు అండగా మేముంటాం కూల్చివేయకుండా అడ్డుపడతాం
- ఐక్యతే ప్రధాన బలం..
- మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాంటో అనేది రేవంత్ నినాదం
- మూసి పేరుతో వేల కోట్ల దోపిడీకి ప్లాన్
- హైకోర్టు మొట్టికాయాలు వేసినా కూల్చివేతలు కొనసాగుతున్నాయి
- దమ్ముంటే ఇచ్చిన వాగ్ధానాలు రేవంత్ నెరవేర్చాలి
- అంబర్ పేట మూసీ ప్రాంత నివాసితులతో కెటిఆర్
- కెసిఆర్ అన్ని విధాల అండగా ఉంటారని హామీ.

వివరాలు 2 లో..

హైదరాబాద్‌లో లక్షలాది మందికి ప్రభుత్వం నిద్ర లేకుండా చేస్తుందని ఆరోపించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఎవరు ఎప్పుడొచ్చి ఇళ్లను కూల్చుతారో తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఆవేదనలో ఉన్నారని తెలిపారు. 'మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాంటో' అన్నట్లుగా కాంగ్రెస్ నినాదం ఉందని ఎద్దేవా చేశారు.

## మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్‌ను తెచ్చిందే బీఆర్ఎస్

- మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని కేసీఆర్ ఆదేశించలేదా?
- మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి
- మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు

2లో




హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. 'మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్ సర్కారు. మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని గతంలో కేసీఆర్ ఆదేశించలేదా?. మూసీని కాలుష్య రహితంగా చేయాలని కేసీఆర్ చెప్పలేదా? గతంలో బీఆర్ఎస్ నేతలు చేసిన పనులను మరిచిపోయినట్లున్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. 2021లో మూసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం సమావేశాలు నిర్వహించింది. మూసీకి 50 మీటర్ల దూరంలో బఫర్ జోన్ ను నిర్ణయించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. బీఆర్ఎస్ హయాంలోనే మూసీ సరిహద్దులను ఫిక్స్ చేశారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకంటూ బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరం అనే పేరులోనే కాక కార్యాచరణ చేపట్టాలని మా ప్రభుత్వం ఆలోచిస్తుంది' అంటూ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.



## స్వయంగా చంద్రబాబు పెన్షన్‌లు పంపిణీ

- పుచ్చకాయలమాడ గ్రామ లబ్ధిదారులతో సిఎం
- కుటుంబ సభ్యులతో ఆత్మీయ పలకరింత
- పెన్షన్ స్వయంగా ఇచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు

కర్నూలు నీలగిరి వార్త ప్రతినిధి

కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ గ్రామంలో లబ్ధిదారులు తలారి గంగమ్మకు వితంతు పెన్షన్, చింతగింజల వెంకటేష్‌కు వృద్ధాప్య పెన్షన్‌లను వారి ఇంటి వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు.. ముందుగా తలారి గంగమ్మ ఇంట్లో కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడారు.. వారి కుటుంబ స్థితి గతులను గురించి తెలుసుకున్నారు.. సిఎం స్వయంగా వచ్చిన తమకు పెన్షన్‌లు ఇవ్వడం పట్ల చంద్రబాబుకు వారు కృతజ్ఞతలు చెప్పారు.

## మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమమే..

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమం చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మూసీని ప్యూరిఫైర్ రివర్‌గా మార్చాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతిపక్షాలకు మానవత్వం లేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లకు మానవత్వం లేదని విమర్శించారు.



నల్గొండ జిల్లా గ్రౌండ్ వాటర్‌లో ఫ్లోరైడ్ ఎక్కువని తెలిపారు. పది సంవత్సరాలు పాలించి లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మూసీలో పారేది విషపు నీళ్లని.. తెలంగాణ వచ్చాక మూసీ స్థితి మారుతుందని అనుకున్నామన్నారు. మూసీ కోసం కేటీఆర్ వెయ్యి కోట్ల అప్పు తెచ్చారన్నారు. అయితే మూడు నాలుగు కోట్లు పెట్టి వాళ్లు విల్లా కొనుక్కుంటే.. గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న వాళ్లు మూసీ పక్కన ఉండడం వల్ల ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

## మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతలు షురూ

- శంకర్ నగర్‌లో స్వచ్చందంగా ఖాళీ చేసిన కుటుంబాలు
- వారికి డబుల్ బెడ్ రూంలు కేటాయింపు
- ఆ గృహాలను కూల్చివేస్తున్న అధికారులు

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

మూసీ పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మూసీ రివర్ బెడ్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తొలగిస్తున్నారు. మలక్‌పేట పరిధిలోని శంకర్ నగర్‌లో స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. పునర్నివాసంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను రెవెన్యూ అధికారులు నిర్వాసితులకు అందజేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లలోకి షిఫ్ట్ అయ్యిన వారి నిర్మాణాలను అధికారులు తొలగిస్తున్నారు. రెండు రోజుల పాటు ఈ కూల్చివేతలు కొనసాగనున్నాయి. చాదర్‌ఘాట్ సమీపంలో అక్రమ నిర్మాణాల తొలగింపు కొనసాగుతోంది. ఇక ఇళ్లు ఖాళీ చేస్తున్నవారి సామానులు తరలించేందుకు అధికారులు వాహనాలను ఏర్పాటు చేశారు.. మూసీ రివర్ బెడ్‌లో కూల్చివేతలతో తమకు ఎలాంటి సంబంధం లేదని హైడ్రా ప్రకటించింది. ఈ కూల్చివేతలు మూసీ డెవలప్‌మెంట్ బోర్డు చేపట్టిందని పేర్కొన్నారు.




## బాలీవుడ్ నటుడు గోవిందా ఇంట్లో గన్ మిస్‌ఫైర్..

### కాలులోకి దూసుకెళ్లిన బుల్లెట్

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి

బాలీవుడ్ నటుడు, శివసేన లీడర్ గోవిందా ఇంట్లో గన్ మిస్‌ఫైర్ అయ్యింది. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనలో గోవిందాకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు నటుడిని హుటాహుటిన ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇప్పటి వరకూ అందిన సమాచారం మేరకు.. మంగళవారం తెల్లవారు జామున 4:45 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.



గోవిందా బయటకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న క్రమంలో తన వద్ద ఉన్న లైసెన్స్ గన్‌ను తనిఖీ చేస్తుండగా.. అది ఒక్కసారిగా మిస్‌ఫైర్ అయ్యింది. అందులోని బుల్లెట్ గోవిందా కాలులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో నటుడు తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన అతడిని ముంబైలోని క్రిటీ కేర్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అతడికి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం గోవిందా ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిసింది.

## కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోంది

ఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠ చూపిస్తోందని అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. ప్రజలకు రేవంత్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోందని మండిపడ్డారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అటకెక్కించారని ఎద్దేవా చేశారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో హామీల పేరిట అవినీతిలో కూరుకుపోయారని అన్నారు. తెలంగాణలో హైడ్రా పేరిట డ్రామా సృష్టిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. హర్యానాలో కాంగ్రెస్ నేతలు 7 హామీలు అంటున్నారని... ఇక్కడి ప్రజలకు కాంగ్రెస్‌ను నమ్మొద్దు అని చెప్పానని లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ ప్రజలకు అబద్ధాలు చెబుతు న్నారని అన్నారు.

## ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డికి ఎస్కార్ట్ కేటాయింపు..

### - ఈనెల 4న శాసనమండలి విప్‌గా బాధ్యతలు!

తాండూరు(వికారాబాద్): నీలగిరి వార్త ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికలకు ముందుగానే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడికి శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. అప్పటి నుంచి మహేందర్‌రెడ్డి విప్‌గా బాధ్యతలు చేపట్టలేదు.



## కేసీఆర్‌నే ఫాలో అవుతున్న సీఎం రేవంత్..

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

ఇందిరాపార్క్ వద్ద బీజేపీ రైతు దీక్ష కొనసాగుతోంది. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ 24 గంటల నిరంతర దీక్షలో ఉన్నారు. వీరి దీక్షకు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. మంగళవారం ఉదయం ఇందిరా పార్క్ వద్దకు చేరుకున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ దీక్షకు మద్దతుతెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్సీ కవితపై హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ దీక్షకు కాంగ్రెస్‌కు భయం పట్టుకుందన్నారు.



# భద్రతపై ఇచ్చిన హామీలపై కానరాని చర్యలు

### సీఎం మమతా బెనర్జీ చర్యలపై వైద్యుల అనుమానం

### మరోమారు ఆందోళనకు దిగిన జూనియర్ డాక్టర్లు

కోల్‌కతా, నీలగిరి వార్త ప్రతినిధి

కోల్‌కతలాలో జూనియర్ వైద్యులు మరోమారు ఆందోళనకు దిగారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిరసనలు తెలిపిన వైద్య విద్యార్థులు ఇటీవల ఆందోళనలు విరమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జూనియర్ వైద్యులు మంగళవారం తిరిగి ఆందోళనలు చేపట్టారు. తమ భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల వైఖరి కనిపించడం లేదని వారు ఆరోపించారు. మా భద్రతకు సంబంధించిన డిమాండ్లను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల వైఖరి కనిపించడం లేదు. సీఎం మమతా బెనర్జీ చర్చల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. విధులకు శాశ్వతంగా విరమణ తెలిపి ఆందోళనలు కొనసాగించాలని నిర్ణయించాం అని డాక్టరలు పేర్కొన్నారు. అదేవిధంగా తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే ఇది పూర్తిస్థాయిలో కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. ఇక, సెంట్రల్ కోల్‌కతాలోని స్వేర్ కళాశాల నుంచి ధర్మతల వరకు బుధవారం జూనియర్ వైద్యులు మార్చ్‌కు పిలుపునిచ్చారు. తమతో పాటు ఈ మార్చ్‌లో పాల్గొనాలని ప్రజలను కోరారు. పశ్చిమబెంగాల్‌లోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ ఘటన పెనుదుమారం రేపడంతో సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా స్వీకరించింది. ఈ క్రమంలో వైద్య విద్యార్థులు విధుల్లో చేరాలని సూచించింది. ఇక, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపి తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో 42 రోజులు కొనసాగించిన నిరసనలు విరమించి గతనెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఇదిలాఉండగా.. హత్యాచారానికి గురైన వైద్య విద్యార్థికి న్యాయం చేయాలనేది వైద్య విద్యార్థుల ప్రధాన డిమాండ్. ఇక, ఆరోగ్య కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను విధుల నుంచి తొలగించడం, రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల్లో పోలీసుల రక్షణను పెంచాలని, శాశ్వత మహిళా పోలీసు సిబ్బందిని నియమించాలనేవి వారి డిమాండ్లు.

# కలసికట్టుగా ఉంటే మీ ఇళ్లు సేఫ్

### మీకు అండగా మేముంటాం

### కూల్చివేయకుండా అడ్డుపడతాం

### ఐక్యతే ప్రధాన బలం..

### మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాంటో అనేది రేవంత్ నినాదం

### మూసి పేరుతో వేల కోట్ల దోపిడీకి ప్లాన్

### హైకోర్టు మొట్టికాయాలు వేసినా కూల్చివేతలు కొనసాగుతున్నాయి

### దమ్ముంటే ఇచ్చిన వాగ్ధానాలు రేవంత్ నెరవేర్చాలి

### అంబర్ పేట మూసీ ప్రాంత నివాసితులతో కెటిఆర్

### కెసిఆర్ అన్ని విధాల అండగా ఉంటారని హామీ.

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్‌లో లక్షలాది మందికి ప్రభుత్వం నిద్ర లేకుండా చేస్తుందని ఆరోపించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఎవరు ఎప్పుడొచ్చి ఇళ్లను కూల్చుతారో తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఆవేదనలో ఉన్నారని తెలిపారు. 'మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాంటో' అన్నట్లుగా కాంగ్రెస్ నినాదం ఉందని ఎద్దేవా చేశారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో బీఆర్ఎస్ కు ఓట్లు వేసిన వారిపై రేవంత్‌రెడ్డి పగబట్టారని ఫైర్ అయ్యారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో సర్కార్ మూసీ ప్రక్షాళణ చేపడుతోందని అన్నారు. మరోవైపు మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఇక నుంచి ఎవరింటికైనా బుల్డోజర్ వస్తే కంచెలు అడ్డుపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లను కడతామని చెప్పిన ప్రభుత్వం ఏకంగా ఇళ్లనే కూల్చేస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. స్వంత నియోజకవర్గంలో పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ కిషన్ రెడ్డి ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు కేటీఆర్..

### కోర్టు మొట్టికాయాలు వేసినా

శంకర్‌నగర్‌లో ఇండ్లు కూలగొడుతున్నారని అంటూ రేవంత్ రెడ్డికి ఏమన్నా సిగ్గుందా అన్నిప్రశ్నించారు. నిన్ననే హైకోర్టు కూల్చివేతలపై మొట్టికాయాలు వేసినా చలనం లేదని చెప్పారు.. 2400 కిలోమీటర్ల నమామీ గంగ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ ప్రభుత్వం రూ.20 వేల కోట్లు ఖర్చుపెడితే.. 55 కిలోమీటర్ల మూసీ ప్రాజెక్టుకు రేవంత్ రెడ్డి రూ.లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడ్తడట అంటూ వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో ఇదే ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్లు అవుతాయని లెక్కగట్టామని . కానీ ఒకేసారి పది రెట్లు ఎలా పెరిగింది? దీనికి సమాధానం చెప్పేటోడు లేడన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.4 వేల కోట్లతోని మూసీ శుద్ధి చేసేందుకు ఎస్టీపీ ప్రాజెక్టులు ప్రారంభించామని, అదేవిధంగా మూసీపై 540 కోట్లతో 15 బ్రిడ్జిలు మంజూరు చేసినం అన్నారు.

# అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

### నలుగురు వ్యక్తుల దుర్మరణం

ఆదిలాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

అర్ధరాత్రి ఇంటికి చేరే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. కారులో ఇంటికొస్తున్న సమయంలో ..మరో 15 నిమిషాలైతే ఇంటికి చేరేవారు. ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను రాసుకుంటూ దూసుకెళ్లింది. అదుపు తప్పి సిమెంట్ కాల్వలో బోల్తాపడటంతో నలుగురు దుర్మరణం చెందారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద జాతీయ రహదారి-44 పై సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. అదుపు తప్పిన కారు డివైడర్‌ను రాసుకుని దాదాపు వంద మీటర్లు వెళ్లి ప్రమాదానికి గురైంది. అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మందిలో మోయిజ్(60), అలీ(8), ఖాజా మోయినొద్దీన్(40), మొహమ్మద్ ఉస్మానుద్దీన్(11) దుర్మరణం పాలయ్యారు. ఆయేషా అఫ్రీన్, ఫరీద్, ఎక్రా, సాథ్‌లు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిని సంఘటనా స్థలం నుంచి మూడు 108 అంబులెన్స్‌ల ద్వారా రిమ్స్‌కు తరలించారు. వీరంతా ఆదిలాబాద్‌కు చెందినవారే. మేకల గండి నుంచి ఆదిలాబాద్ 15 కి.మీ.దూరం. 15 నిమిషాల్లో ఇంటికి చేరే వారని అంతలోనే మృత్యువు కబళించిందని బంధువులు రోదించారు.

# నేటినుంచి ఉభయ రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

### తిరిగి 14న తెరుచుకోనున్న పాఠశాలలు



అమరావతి/హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లకు బుధవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం అక్టోబర్ 2న గాంధీజయంతి కాగా, 3 నుంచి సెలవులు ప్రకటించారు. తిరిగి 14న స్కూళ్లు తెరచుకోనున్నాయి. ఇదే క్రమంలో ఏపీలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని దసరా సెలవుల తేదీలను ఒక రోజుకు ముందుకు మార్చారు. తొలుత అక్టోబర్ 4 నుంచి 13 వరకు సెలవులను ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్థనలు రాగా.. ఈ సెలవులను అక్టోబర్ 3 నుంచి 13 వరకు మార్చారు. 14న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ నెలలో అటు తెలంగాణ.. ఇటు ఆంధ్రప్రదేశ్ లోని స్కూళ్లు, పాఠశాలలకు సెలవులే సెలవులు ఉండనున్నాయి. ఈ సంవత్సరంలో అత్యధికంగా ఈ నెలలోనే ఎక్కువ పండుగలు వచ్చాయి. దసరా, దీపావళి పండుగలు ఒకే నెలలో రావడంతో విద్యార్థులకు భారీగా సెలవులు లభించాయి. ఈ రెండు పండుగుల దృష్ట్యా అక్టోబర్ నెలలో ఏకంగా స్కూల్స్ 16 రోజుల పాటు మూతపడనున్నాయి. అక్టోబర్ 3 నుంచి 14 వరకు ఏపీలో దసరా సెలవులు ప్రకటించగా.. అక్టోబర్ 2 నుంచి 14 వరకు ఏకంగా 13 రోజుల పాటు తెలంగాణ సర్కార్ దసరా సెలవులు ప్రకటించింది. తెలంగాణలో బతుకమ్మ సంబరాలు కూడా దసరా పండుగ ముందు ప్రారంభం కానున్నాయి. ఈ సంబరాలు మొత్తం 9 రోజులు ఉంటాయి. ఎంగిలి బతుకమ్మ పండుగ అక్టోబర్ 2న ఉండనుంది. ఆరోజు ఎలాగో గాంధీ జయంతి కాబట్టి.. పాఠశాలలకు అఫీషియల్ హాలిడే. అక్టోబర్ 31న దీపావళి పండుగ సందర్భంగా.. స్కూల్స్, కాలేజీలకు సెలవు ఉంటుంది. అక్టోబర్ 20, 27 తేదీల్లో ఆదివారాలు కూడా కలిపి ఏకంగా ఈ నెల దాదాపుగా 16 రోజులు విద్యార్థులకు సెలవులు ఉంటాయి. అంటే.. అక్టోబర్‌లో స్కూల్స్ పని చేసేది కేవలం 14 రోజులు మాత్రమే.

# అరసవిల్లిలో మూలవిరాట్‌ను తాకిన సూర్య కిరణాలు

### దృశ్యం చూసి పులకించిన భక్తులు

శ్రీకాకుళం, నీలగిరి వార్త ప్రతినిధి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి దేవాలయంలో శ్రీ సూర్యనారాయణ స్వామి మూలవిరాట్‌ను సూర్యకిరణాలు తాకాయి. లేలేత కిరణాలు పంచద్వారాలను దాటి గాలిగోపురం మధ్య నుంచి ఆదిత్యుని తాకిన దృశ్యాలను చూసి భక్తులు పులకించిపోయారు. ఉదయం 6.05 గంటలకు కొన్ని నిమిషాలపాటు ఆవిష్కృతమైన ఈ అద్భుతాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారురు. బుధవారం కూడా స్వామివారి మూలవిరాట్‌ను సూర్యకిరణాలు తాకే అవకాశం ఉందని పండితులు తెలిపారు. ఏటా రెండు సార్లు ఇలాంటి అద్భుతం ఆవిష్కృతమవుతుంది. ప్రతిఏటా మార్చి 9, 10 తేదీల్లో.. అలాగే అక్టోబర్ నెల 1, 2 తేదీల్లో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆదిత్యుని విగ్రహంపై పడిన లేలేత కిరణాలు దర్శనమివ్వడంతో జన్మధన్యమైందంటూ భక్తులు సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. సూర్యకిరణాలు తాకే సమయానికి సూర్యనారాయణమూర్తిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. ఎప్పటినుంచో ఈ అద్భుతాన్ని చూడాలనుకున్నామని.. ఇప్పుడు ఆ భాగ్యం తమకు దక్కడం సంతోషంగా ఉన్నదని పలువురు భక్తులు చెప్తున్నారు.

# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

### ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం

### పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు

### ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వే ను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది.



# మూసీ పేదలకు అండగా ఉంటాం

### ఇళ్లు కోల్పోతామని అధైర్య పడొద్దు

### అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ భరోసా

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదలు ఎవరూ తమ ఇళ్లు కోల్పోతారని అధైర్యపడొద్దని, తాము అండగా ఉంటామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ భరోసా కల్పించారు. మంగళవారం గోల్నాక డివిజన్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ప్రజాప్రతినిధులు పర్యటిస్తున్నారని, ప్రజలు వారికి తమ బాధలు చెప్పాలని సూచించారు. సోమవారం గోల్నాక డివిజన్‌లోని అంబేడ్కర్‌నగర్, న్యూకమలానగర్ మూసీ పరివాహక ప్రాంతాలలో ఆయన పర్యటించారు. తమ ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ ఇళ్లను కూలుస్తామని చెబుతున్నారని, దీంతో ఆందోళన చెందుతున్నామని చెప్పారు. హైడ్రా అధికారులు ఎప్పుడు వస్తారో అనే భయంతో నిద్రలేకుండా గడుపుతున్నామని మహిళలు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసి పైసాపైసా కూడబెట్టి, అప్ప చేసి స్థలాలను కొని ఇళ్లు కట్టుకుంటే.. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరుతో కూల్చివేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని బాధితులు ప్రశ్నించారు. తమ ఇళ్లను కూలిస్తే సహించేది లేదని, అధికారులను ఎదిరిస్తామని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పేదల పక్షాన పోరాడుతుందని, ఎవరూ అధైర్యపడొద్దని ఎమ్మెల్యే కాలేరు వారికి సూచించారు. అన్ని ప్రాంతాలలో పార్టీ అగ్రనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నాయకులు పర్యటించి వారికి బాధితులకు అండగా ఉంటారన్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# వ్యవస్థీకృత అవినీతి

ఎన్నికల బాండ్ల వ్యవహారంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పలువురు బిజెపి జాతీయ, కర్ణాటక రాష్ట్ర సీనియర్ నేతలపై బెంగళూరులో శనివారం నమోదైన కేసు బిజెపి వ్యవస్థీకృత అవినీతికి మచ్చుతునక. నిర్మలమ్మ అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి.)తో పారిశ్రామికవేత్తలను బెదిరించి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపికి నిధులు సమకూర్చారన్నది అభియోగం. దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ కేసు నమోదు వెనుక జనధికార సంఘర్ష పరిషత్‌కు చెందిన ఆదర్శ్ ఆర్ అయ్యర్ మడమ తిప్పని పోరాటం చెప్పుకోతగ్గది. ఈ ఏడాది మార్చి




30న తిలక్‌నగర్ పోలీసులను ఆయన ఆశ్రయించగా పట్టించుకోలేదు. బెంగళూరు సౌత్ డిసిపి దగ్గరకెళ్లినా ఫలితం లేదు. దాంతో ఎంపిలు, ఎంఎల్‌ఎలపై క్రిమినల్ కేసుల కోసం కర్ణాటకలో ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానంలో ఏప్రిల్‌లో ఫిర్యాదు చేయగా విచారణ జరిపి ఎఫ్‌ఐఆర్ నమోదుకు కోర్టు శుక్రవారం ఆదేశించిచడంతో అదే తిలక్‌నగర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేయాల్సి వచ్చింది. కేసులో మొదటి నిందితులు (ఎ1) నిర్మలా సీతారామన్ కాగా ఎ2 ఇ.డి., ఎ3 బిజెపి కేంద్ర పదాధికారులు, ఎ4 బిజెపి కర్ణాటక రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు నళిన్ కుమార్ కటీల్, ఎ5 ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బివై విజయేంద్ర, ఎ6 రాష్ట్ర బిజెపి పదాధికారులు. నిందితుల జాబితాలో కేంద్ర మంత్రి జెపి నడ్డా పేరు కూడా ఉందని బయటికొచ్చింది.కేంద్రంలో బిజెపి పాలనలోకొచ్చాక కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయాలకు ఎంతగా బరితెగించి వాడుకుంటున్నారో చూస్తున్నాం. సిబిఐ, ఇడి వంటి వాటిని ప్రయోగించి ప్రత్యర్థి పార్టీల కీలక నాయకులను భయపెట్టి లొంగదీసుకునేందుకు ప్రయత్నించడం, దారికి రాని వారిపై కక్ష కట్టి మరీ వేధించడం, అక్రమ కేసులకు, అరెస్టులకు పాల్పడటం మోడీ ప్రభుత్వానికి నిత్యకృత్యమైపోయింది.

అలాంటి నీతిబాహ్యమైన చర్యలతో పార్టీ నిధులనూ పోగేసుకుంటున్నారని తాజాగా బెంగళూరు కేసుతో ధ్రువపడింది. పారిశ్రామికవేత్తల పైనా, కార్పొరేట్ కంపెనీల అధిపతులపైనా, సిఇఓలు, మేనేజింగ్ డైరెక్టర్లు, టాప్ ఎగ్జిక్యూటివ్‌లపై ఇ.డి.తో దాడులు చేయించి, ఆస్తులు స్వాధీనం చేసుకొని, వివిధ పద్ధతుల్లో బెదిరించి, పార్టీ పేరిట ఎలక్టోరల్ బాండ్లను కొనిపించి రూ.8 వేల కోట్లకుపైన లూటీ చేశారన్న ఫిర్యాదుదారుని అభియోగాలను చూస్తే బిజెపి నైజమేంటో బోధ పడుతుంది. ఈ దోపిడీకి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఇ.డి.ని సాధనంగా ఉపయోగించారు. ఇది అధికార దుర్వినియోగం, క్విడ్‌ప్రోకో, రాజకీయ అవినీతి కాక ఇంకేమిటి?బిజెపి ప్రభుత్వం 2017లో ఎలక్టోరల్ బాండ్స్ స్కీం తెచ్చినప్పుడే విపక్షాలు సందేహించాయి. సిపిఎం, మరికొన్ని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, సమాచార హక్కు చట్ట ఉల్లంఘనేనని, క్విడ్‌ప్రోకోకు దారి తీస్తుందని సుప్రీం కోర్టు ఈ ఏడాది ఫిబ్రవరి 15న ఆ స్కీంను రద్దు పర్చింది. ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ప్రజలకు బహిర్గతం చేయాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అయినప్పటికీ సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు వివరాలు బయట పెట్టకుండా ఉండేందుకు ఎస్‌బిఐని, ఇ.సిని మోడీ సర్కారు ఎంతగా ప్రభావితం చేసిందో యావత్ దేశం గమనించింది.

# కుప్పకూలిన మార్కెట్లు

**సెన్సెక్స్ 1250 పాయింట్ల పతనం**

**రూ.3.5 లక్షల కోట్ల సంపద ఆవిరి**

**రిలయన్స్ ఇండిస్ట్రీస్ షేర్ 3 శాతం క్షీణత**

ముంబయి :

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు చవి చూశాయి. అమ్మకాల ఒత్తిడితో సోమవారం బిఎస్‌ఇ సెన్సెక్స్ 1250 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 50 సూచీ 25,850 దిగువన నమోదయ్యింది. రిలయన్స్ ఇండిస్ట్రీస్, ఐటి, బ్యాంకింగ్ స్టాక్స్‌ల్లో భారీగా అమ్మకాల ఒత్తిడి నెలకొనడంతో ఒక్క పూటలోనే బిఎస్‌ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.3.55 లక్షల కోట్లు ఆవిరయ్యింది. ఇటీవల వరుసగా పెరుగుతూ నూతన గరిష్ఠాలకు చేరిన సూచీల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగారు. మరోవైపు విదేశీ మదుపర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం వల్ల మార్కెట్లలో ప్రతికూలత నెలకొంది.ఉదయం 85,209 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ సూచీ.. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో ఏకంగా 84,257 కనిష్టాన్ని చవి చూసింది. తుదకు 1272 పాయింట్లు లేదా 1.49 శాతం నష్టంతో 84,299.78కు పడిపోయింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 368 పాయింట్లు లేదా 1.41 శాతం నష్టపోయి 25,810.85 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో రిలయన్స్ ఇండిస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. రిలయన్స్ షేర్ ఏకంగా 3.23 శాతం లేదా రూ.98.60 పతనమై రూ.2,953.80 వద్ద ముగిసింది. మరోవైపు జెఎస్‌డబ్ల్యు స్టీల్, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టైటాన్, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే లాభపడిన వాటిలో ఉన్నాయి.

## చైనా వైపు ఎఫ్‌ఐఐల దృష్టి

ఇటీవల చైనా ప్రభుత్వం వృద్ధికి ఊతం ఇచ్చేలా పలు చర్యలు, విధానాలను ప్రకటించడంతో విదేశీ మదుపర్లు అక్కడి మార్కెట్లపై ఆసక్తిని కనబర్చి ఉంటారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు పెరిగాయి. దీంతో భారత మార్కెట్లపై ప్రతికూలం పడింది. పశ్చిమసియాలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ వరుస దాడుల వల్ల నెలకొన్న భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు మదుపర్లను ఆందోళనకు గురి చేస్తున్నాయి. బిఎస్‌ఇ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.81 శాతం, 0.75 శాతం చొప్పున నష్టపోయాయి. బిఎస్‌ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.3.55 లక్షల కోట్లు హరించుకుపోయి రూ.474.38 లక్షల కోట్ల వద్ద ముగిసింది.



## బుక్ మై షో సిఇఒకు మళ్లీ సమన్లు

న్యూఢిల్లీ :

బ్లాక్ టికెట్ల వ్యవహారంలో బుక్ మై షో సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజని కి ముంబయి పోలీసులు మరోమారు నోటీసులు జారీ చేశారు. బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి బ్లాక్ టికెట్లు విక్రయించినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై వివరణ కోరుతూ ముంబయి పోలీసు ఎనకామిక్ అఫెన్సెస్ వింగ్ శనివారం అశీష్‌తో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌కు సమన్లు పంపిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వాలని, విచారణ అధికారి ఎదుట హాజరు కావాలని తాజా నోటీసులో పేర్కొన్నారు.

## ఫోన్‌పేలో పసిడి పొదుపు స్కీం

న్యూఢిల్లీ :

ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక ఫోన్ పే కొత్తగా పసిడి పొదుపు స్కీంను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. డైలీ సేవింగ్స్ పేరుతో దీన్ని ఆవిష్కరించింది. ఇందుకోసం మైక్రో సేవింగ్స్ ప్లాట్‌ఫామ్ జార్‌తో భాగస్వామ్యం కుదుర్చికుంది. ఇది తమ ఖాతాదారులు రోజువారీ చిన్న పెట్టుబడి ద్వారా 24 క్యారెట్ల డిజిటల్ బంగారంలో డబ్బును ఆదా చేయడానికి వీలు కల్పిస్తుందని ఫోన్‌పే తెలిపింది. ఇందులో రోజుకు కనిష్టంగా రూ.10 నుంచి గరిష్టంగా రూ.5వేల వరకు పెట్టుబడి పెట్టచ్చని పేర్కొంది.

## ఎఫ్‌డిలపై 7.50% వడ్డీ : ఉజ్జీవన్ బ్యాంక్

బెంగళూరు :

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై తొమ్మిది నెలల కాల వ్యవధికి గాను వడ్డీ రేటును 7 శాతం నుంచి 7.5 శాతానికి పెంచినట్లు ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తెలిపింది. 12 నెలల కాల వ్యవధి ఎఫ్‌డిలపై 8.25 శాతం అందించనున్నట్లు పేర్కొంది. ఈ రెండింటిపైనా సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు పేర్కొంది. స్వల్ప కాలిక కాల వ్యవధి కోసం అధిక వడ్డీ రేటును కోరుకునే ఖాతాదారుల కోసం తాము ఎఫ్‌డి రేట్లను సవరించామని ఆ బ్యాంక్ సిఇఒ సంజీవ్ నౌటియాల్ పేర్కొన్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

## 79 శాతం కరిగిన ట్విట్టర్ విలువ : ఫిడెలిటీ అంచనా




న్యూయార్క్ :

ఎలన్ మస్క్‌కు చెందిన ప్రముఖ సామాజిక దిగ్గజం ఎక్స్ (ట్విట్టర్) విలువ 78.7 శాతం పతనమయ్యిందని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ ఫిడెలిటీ అంచనా వేసింది. దీంతో ప్రస్తుత విలువ కేవలం 9.4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.79వేల కోట్లు) మాత్రమే ఉండొచ్చని పేర్కొంది. ఎలన్ మస్క్ దీనిని కొనుగోలు చేసిన సమయంలో 44 బిలియన్ డాలర్లు (రూ.3.68 లక్షల కోట్లు)గా ఉంది. దీని కొనుగోలుకు వెచ్చించిన మొత్తంలో ఆగస్టు నాటికి కేవలం నాలుగో వంతు విలువ మాత్రమే మిగిలిందని ఫిడెలిటీ తెలిపింది.

## మార్కెట్లోకి గెలాక్సీ ఎస్24 ఎఫ్‌ఇ

న్యూఢిల్లీ :

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ భారత మార్కెట్లోకి గెలాక్సీ ఎస్ 24ఎఫ్‌ఇని విడుదల చేసినట్లు తెలిపింది. 6.7 అంగుళాల డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్ప్లే, 4,700 ఎంఎహెచ్ బ్యాటరీలో ఆవిష్కరించింది. 8జిబి ర్యామ్, 128జిబి స్టోరేజీ ధరను రూ.59,999గా, 8జిబి, 256 వేరియంట్ ధరను రూ.65,999గానిర్ణయించింది. 50 ప్రైమరీ కెమెరా, 8ఎంపి, 12 ఎంపి కెమెరాలు సహా సెల్ఫీ కోసం 10 ఎంపి కెమెరాను అమర్చింది.



# జీవితంలో ఎవరిని నమ్మొద్దు

## స్టార్ ప్రొడ్యూసర్ బండ్ల గణేష్ ట్వీట్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

స్టార్ ప్రొడ్యూసర్ బండ్ల గణేష్ తరచుగా ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తూ ఉంటారు. తాజాగా ఆయన చేసిన ట్వీట్ తెగ వైరల్ అవుతుంది. 'ఎవరినీ నమ్మొద్దు' అంటూ బండ్ల గణేష్ చేసిన కామెంట్ ని చూసి హరిష్ శంకర్ మోసం చేశారా? అంటున్నారు నెటిజన్లు. అసలు బండ గణేష్ చేసిన ట్వీట్ ఏంటి? దానితో హరి శంకర్ కి సంబంధం ఏంటి? అనే వివరాల్లోకి వెళితే.. నిర్మాత, నటుడు అయిన బండ్ల గణేష్ తాజాగా చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. 'జీవితంలో ఎవర్ని నమ్మొద్దు. మిమ్మల్ని మీరు మాత్రమే నమ్ముకోండి' అంటూ ఆయన ఎవరిని ఉద్దేశించి ట్విట్ చేశారు అన్న విషయం సస్పెన్స్ గా మారింది. దీంతో హరిష్ శంకర్ బండ్ల, గణేష్ కి మళ్ళీ గొడవ మొదలైందా ? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా బండ్ల గణేష్ ను హరీష్ శంకర్ మోసం చేశాడా ? అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. దీనికి ఒక ప్రత్యేకమైన కారణమే ఉంది. 'గబ్బర్ సింగ్' రీ రిలీజ్ ప్రెస్ మీట్ లో బండ్ల గణేష్ మాట్లాడుతూ తను మళ్ళీ సినిమాలను నిర్మిస్తానని, చిరంజీవి ఛాన్స్ ఇస్తే హరిష్ శంకర్ డైరెక్టర్ గా చరిత్రలో నిలిచిపోయే బ్లాక్ బస్టర్ ఇస్తానని 'గబ్బర్ సింగ్' వేదిక మీద ప్రామిస్ చేశాడు. కానీ తాజాగా ఆయన చేసిన ట్వీట్ చూస్తుంటే ఈ విషయంలోనే హరీష్, బండ గణేష్ మధ్య ఏమైనా విభేదాలు తలెత్తాయా? అనే అనుమానం కలుగుతుంది.టాలీవుడ్ లో నటుడు నుంచి నిర్మాతగా మారిన బండ్ల గణేష్ 'గబ్బర్ సింగ్' మూవీతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ను అందుకున్నారు. అంతేకాకుండా ఈ నిర్మాత పవన్ తన దేవుడు అంటూ ఎప్పటికప్పుడు పొగడ్తలతో ముంచేస్తాడు. అయితే ఈ 'గబ్బర్ సింగ్' మూవీ విషయంలోనే బండ్ల గణేష్ కు, హరీష్ శంకర్ కు మధ్య వివాదం నెలకొంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన 'గబ్బర్ సింగ్' సినిమాకు బండ్ల గణేష్ నిర్మాతగా వ్యవహరించగా, అప్పట్లో ఆ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్. అయితే ఈ మూవీ ఎనిమిదవ వార్షికోత్సవం సమయంలో హరిష్ శంకర్, బండ్ల గణేష్ మధ్య వాగ్వాదం జరిగింది. హరీష్ శంకర్ అందరికీ థాంక్స్ చెప్తూ ఓ లేఖను రిలీజ్ చేశారు. కానీ అందులో నిర్మాత అయిన బండ్ల గణేష్ పేరును ప్రస్తావించకపోవడంతో రచ్చ మొదలైంది. బండ్ల గణేష్ ఏకంగా హరిష్ శంకర్ ఒక రీమేక్ డైరెక్టర్ అంటూ, అతనితో మళ్ళీ సినిమా చేసే ప్రసక్తే లేదని ఫైర్ అయ్యారు. లాక్ డౌన్ టైంలో వీరిద్దరూ సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు మాటల యుద్ధమే చేసుకున్నారు. కానీ ఆ తర్వాత ఇద్దరూ సర్దుకుపోయారు. ఇప్పుడు బండ్ల గణేష్ చేసిన ట్వీట్ చూస్తుంటే మళ్లీ ఇద్దరికీ చెడిందా ? అనే అనుమానం కలుగుతోంది.

# నేడు మహాలయ అమావాస్య

హైదరాబాద్,

సనాతన ధర్మంలో సర్వ పితృ అమావాస్యకు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ రోజున మరణించిన పూర్వీకుల కోసం శ్రాద్ధం చేయవచ్చు. సర్వ పితృ అమావాస్య అక్టోబర్ 2 బుధవారం నాడు వస్తుంది. దీనిని పితృ విసర్జన అమావాస్య, మహాలయ అమావాస్య అని కూడా అంటారు. మత విశ్వాసాల ప్రకారం ఈ రోజున శ్రద్ధా ఆచారాలు, దానధర్మాలు చేయడం ద్వారా పితృ దోషం కూడా తొలగిపోతుంది. పితృ పక్ష శ్రాద్ధ పూజకు కొన్ని నియమాలు ఉన్నాయి, వీటిని గుర్తుంచుకోవాలి. గరుడ పురాణం ప్రకారం సర్వ పితృ అమావాస్య నాడు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో తెలుసుకుందాం. శ్రద్ధ పూజ నియమాలు ఏంటో తెలుసుకోండి. శ్రాద్ధ కర్మలు చేసేటప్పుడు నల్ల నువ్వులను తప్పనిసరిగా వాడాలి. శ్రాద్ధాహారాన్ని తయారుచేసేటప్పుడు, తర్పణం సమర్పించేటప్పుడు, అన్నం ముద్దలు తయారు చేసేటప్పుడు నల్ల నువ్వులను ఉపయోగిస్తారు. నల్ల నువ్వులు తీర్థ జలాలను కలిగి ఉన్నాయని, దాని వల్ల పూర్వీకులు సంతృప్తి చెందుతారని, దీవెనలు ఇస్తారని నమ్ముతారు. సర్వ పితృ అమావాస్య రోజున బ్రాహ్మణులకు భోజనం పెట్టే సంప్రదాయం ఉంది. బ్రాహ్మణ విందు నిర్వహించడం ద్వారా పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూరుతుందని నమ్మకం. శ్రద్ధ పూజ చేసేటప్పుడు లేదా తర్పణం సమర్పించేటప్పుడు చేతికి కుశ గడ్డితో చేసిన దాన్ని తప్పనిసరిగా ధరిస్తారు. పురాణాల ప్రకారం పూర్వీకులకు తర్పణం చేయడం వల్ల వారి ఆత్మకు శాంతి చేకూరుతుంది. అదే సమయంలో తర్పణాన్ని ఎల్లప్పుడూ పూర్వీకుల పేరుతో, దక్షిణం వైపుగా ఇవ్వాలి. గరుడ పురాణం ప్రకారం పితృ పక్షం సమయంలో పూర్వీకులు ఏ రూపంలోనైనా రావచ్చు. అటువంటి పరిస్థితిలో సర్వ పితృ అమావాస్య రోజున ఎవరైనా మీ ఇంటి ముందుకు ఆకలితో వచ్చి పిలిస్తే వారిని వెనక్కి పంపకూడదు. కడుపు నిండా భోజనం పెట్టి పంపించాలి. విశ్వాసాల ప్రకారం బ్రాహ్మణ విందు ముందు పంచబలిని తీయడం ఒక సంప్రదాయం. అంటే 5 రకాల జీవులకు ఆహారం తీసుకోవడం. పంచబలిలో మొదటి ఆహారం ఆవుకు, రెండవది కుక్కకు, మూడవది కాకికి, నాల్గవది దేవతకు, ఐదవది చీమలకు ఆహారం తీస్తారు. సర్వ పితృ అమావాస్య రోజున దానధర్మాలు చేయడం ద్వారా పూర్వీకులు సంతోషించి సంతతి వృద్ధికి అనుగ్రహిస్తారు. ఈ రోజున డబ్బు, వస్త్రాలు, ధాన్యాలు, నల్ల నువ్వులు ఎవరి శక్తి మేరకు దానం చేస్తారు. రాత్రిపూట శ్రాద్ధాహారాన్ని ఎప్పుడూ వడ్డించకూడదు. ఈ రోజున కుటుంబ సభ్యులు తామసిక ఆహారాన్ని తీసుకోకూడదు. అదే సమయంలో బ్రాహ్మణ విందులో బ్రాహ్మణులు, కుటుంబ సభ్యులు మౌనంగా ఉండాలి. అరటి ఆకుల్లో, స్టీలు పాత్రల్లో శ్రాద్ధాహారాన్ని వడ్డించకూడదు. ఆకు, వెండి, రాగి, కంచుతో చేసిన పాత్రలలో ఆహారాన్ని అందించవచ్చు. గుర్తుంచుకోండి. శ్రాద్ధ ఖర్మలు అప్పు తీసుకుని చేయకూడదు. ఈ రోజున ఎవరినీ దూషించకూడదు, దూషించే పదాలు వాడకూడదు. ఈ కథనంలో అందించిన సమాచారం పూర్తిగా నిజం మరియు ఖచ్చితమైనది అని మేము క్లెయిమ్ చేయము. వివరణాత్మక మరియు మరింత సమాచారం కోసం, దయచేసి సంబంధిత రంగంలో నిపుణుడిని సంప్రదించండి.

# బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం

## మంటల్లో చిక్కుకొన్న స్కూల్ బస్సు

## 25 మంది చిన్నారులు మృతి

బ్యాంకాక్, నీలగిరి వార్త ప్రతినిధి

థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్‌ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. థాయ్‌ల్యాండ్ రవాణశాఖా మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడించింది. "మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు. మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు" అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా.. 25 మంది చనిపోయి ఉండొచ్చన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా.. మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం. ఈ ప్రమాదంపై ఆన్‌లైన్‌లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక టైరు పేలిపోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కిపైగా మృతదేహాలను చూసినట్లు ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

# ఇజ్రాయిల్ దిమ్మతిరిగే ప్లాన్..

## ఇరాన్ ఇంటెలిజెన్స్ బాసే ఇజ్రాయెల్ గూఢచారి

## వెలుగులోకి సంచలన విషయాలు

ఇజ్రాయిల్,

హిజ్బుల్లాను పాతాలంలోకి తొక్కేందుకు ఇజ్రాయిల్ వేసిన ప్లాన్ తెలిస్తే దిమ్మతిరగాల్సిందే. అవును హిజ్బుల్లా అధినేత నస్రల్లా లొకేషన్ సమాచారాన్ని ఇజ్రాయిల్ అధికారులకు అందించింది ఎవరో కాదు ఇరాన్ ఇంటెలిజెన్స్ బాసే అంటా. ఈ విషయాన్ని ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమ్మూద్ అహ్మదీనెజాద్ స్వయంగా వెల్లడించారు. ఇరాన్ కు సంబంధించిన రహస్యాలన్నీ తెలుసుకునేందుకు మరో 20 మంది సీక్రెట్ గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హత్యకు దారితీసిన ఇరాన్ ఇన్ఫార్మర్ ఇజ్రాయెల్‌కు కీలకమైన ఇంటెలిజెన్స్‌ను అందించినట్లు నివేదికలు వచ్చిన కొద్ది రోజుల తర్వాత.. ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదీనెజాద్ ఇజ్రాయెల్ గూఢచర్యాన్ని ఎదుర్కోవడానికి ఇరాన్‌లో పనిచేస్తున్న ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సంస్థ మొసాద్ తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. %జచీచీ%-టర్క్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, అహ్మదీనెజాద్ ఇరాన్‌లో పనిచేస్తున్న మొస్సాద్‌ను ఎదుర్కోవడానికి ఇరాన్ రహస్య సేవలు ఒక ప్రత్యేక విభాగాన్ని సృష్టించాయని..అందులో 20 మంది ఇజ్రాయెల్ ఏజెంట్లు కూడా ఉన్నారని చెప్పారు. ఇరాన్ మాజీ అధ్యక్షుడు చేసిన ఈ ఆరోపణలు ఒక్కసారిగా రాజకీయ కలకలం రేపాయి. ఇరాన్ అణు కార్యక్రమం గురించి సమాచారాన్ని ఇజ్రాయెల్ కు చేరవేయడమే మొసాద్ ఆపరేషన్ లక్ష్యం అని అహ్మదీనెజాద్ పేర్కొన్నాడు. ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రిత్వ శాఖలోని కౌంటర్ ఇజ్రాయెల్ విభాగానికి అధిపతి ఇజ్రాయెల్ ఏజెంట్ అని అహ్మదీనెజాద్ అవుట్‌లెట్‌తో చెప్పారు. అత్యంత క్లిష్టమైన ఆపరేషన్ కోసం ఇరాన్ ఇంటెలిజెన్స్ సర్వీసుల్లోకి మొసాద్ చొరబడినట్లు మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఇందులో ముఖ్యమైన అణు పత్రాలను దొంగిలించారని సంచలన ఆరోపణలు చేశారు. టర్కీటుడే నివేదిక ప్రకారం, ఇరాన్ గూఢచారిలో దాదాపు రెండు డజన్ల మంది ఇరానియన్లు మొసాద్‌కు గూఢచారులుగా పనిచేస్తున్నారని అహ్మదీనెజాద్ ఆరోపణలు చేశారు. ఇరాన్‌లో కార్యకలాపాల కోసం ఇజ్రాయెల్‌కు చెందిన మొస్సాద్ తన కార్యకర్తలను క్రియాశీలం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఆరేళ్ల క్రితం 2018లో, ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమానికి సంబంధించిన ఫైళ్లను ఇజ్రాయెల్ పొందిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు.స్విగ్గి లవర్స్?కు గుడ్?న్యూస్.. దీపావళి సందర్భంగా రోజంతా ఫ్రీ డెలివరీ.. నమ్మలేకపోతున్నారా? ఆరేండ్ల క్రితం..మొస్సాద్ ఏజెంట్లు టెహ్రాన్ అర్ధరాత్రి ఆపరేషన్ నిర్వహించారు. ఇరాన్ అణ్వాయుధాల సమాచారం నిక్షిప్తమై ఉన్న లక్ష కంటే ఎక్కువ డాక్యుమెంట్లను దొంగలించారు. దాదాపు 6 గంటలపాటు సాగిన ఈ ఆపరేషన్ లో డాక్యుమెంట్లను యాక్సెస్ చేసేందుకు దాదాపు 20మందికిపైగా ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ డాక్యుమెంట్స్ ను నెతన్యాహు టెల్ అవీవ్ లో ప్రపంచానికి అందించారు. 2015లో ఇరాన్ తో ఒప్పందం నుంచి వైదొలగించేందుకు అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇదంతా చేయించారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. కాగా 2008లో మొస్సాద్ తొలిసార హిజ్బుల్లా టాప్ ఆపరేటివ్ ఇమాద్ ముగ్నియాహ్ ను సిరియాలో అంతమొందించింది. 2020లో ఇరానీ కమాండర్ ఖాసిం సులేమానీ సమాచారం అమెరికా దళాలకు అందించింది కూడా మొస్సాదే. జులైలో హిజ్బుల్లా టాప్ కమాండ్ ఫాద్ షుక్రును చంపింది.ఈమధ్యే రద్వాన్ ఫోర్స్ కమాండ్ ఇబ్రహీం అకిల్ ను కూడా మట్టుబెట్టింది. ఆ తర్వాత హిజ్బుల్లా కమాండ్ మొత్తాన్ని పేకమేడలా కూల్చేసింది. ఇజ్రాయెల్ వైమానిక దాడిలో హిజ్బుల్లా అధినేత నస్రల్లా మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఇరువర్గాలు ధ్రువీకరించాయి. అయితే నస్రల్లా సమాచారాన్ని ఇజ్రాయెల్ కు అందించింది ఇరాన్ ఇంటలిజెన్స్ బాసే అంటూ ఆ దేశ మాజీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి.

# పెట్టిన పంగనామాలు చాలు..

## ఇక పాలనపై దృష్టి పెట్టండి: ప్రకాష్ రాజ్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి



ఎవ్వరు వదిలినా నేను వదలా బొమ్మాళీ.. నేను వదలనంటే వదలా.. అనే రీతిలోనే ఉంది నటుడు ప్రకాష్ రాజ్ తీరు. ఏపీ తిరుమల లడ్డు వివాదంపై ప్రకాష్ రాజ్ ట్విట్టర్ వేదికగా ఇంకా వార్ కొనసాగిస్తున్నారు. తిరుమల లడ్డు తయారీకి వినియోగించే నెయ్యి కల్తీ అయిందంటూ సీఎం చంద్రబాబు ప్రకటించిన నేపథ్యంలో.. డిప్యూటీ సీఎం పవన్ సైతం ఈ వివాదంపై ఘాటుగా స్పందించారు. అంతేకాదు%ొ% మహా ప్రసాదం కల్తీ పాపం వైసీపీదేనని ఆరోపిస్తూ.. తన ట్విట్టర్ వేదికగా సైతం వైసీపీపై విమర్శలు సాగించారు. అయితే ఈ వివాదం సాగుతున్న సమయంలోనే ప్రకాష్ రాజ్ ఎంటర్ అయ్యారు. ఇక అంతే ఎవ్వరు ఆపినా.. నేను ఆగేదేలేదన్నట్లు ఉంది ఆయన వ్యవహారం. తాజాగా ఓ ట్వీట్ చేసి పరోక్షంగా పవన్ కు సవాల్ విసిరినట్లయింది. లడ్డు వివాదం సాగుతున్న సమయంలో.. తొలిసారిగా ప్రకాష్ రాజ్ స్పందిస్తూ.. పవన్ గారూ.. అధికారంలో ఉంది మీరే. జరిగిన కల్తీపై విచారణ సాగించండి.. అంతేగానీ సనాతన ధర్మం అంటూ ఎందుకు లేనిపోనీ వివాదాలు తీసుకు వస్తారంటూ సలహా ఇచ్చారు. అలాగే మంచు విష్ణు సైతం ప్రకాష్ రాజ్ పై అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. అలాగే పవన్ కూడా అదే రీతిలో స్పందించగా%ొ% ప్రకాష్ రాజ్ మాత్రం తాను విదేశాలలో ఉన్నట్లు, వచ్చాక మాట్లాడుతాను అంటూ వీడియో సైతం విడుదల చేశారు. ఆ వీడియో విడుదల చేశాక ఇక వారిద్దరి మధ్య ట్వీట్ వార్ ముగిసింది అనుకున్నారు అందరూ. కానీ ప్రకాష్ రాజ్ మాత్రం తాను తగ్గేదెలే అన్నట్లు.. జస్ట్ ఆస్కింగ్ పేరిట రోజూ ట్వీట్ ల వర్షాన్ని కురిపిస్తున్నారు. అలాగే మెగా బ్రదర్ నాగబాబు కూడా ఇటీవల ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలపై కొంత ఘాటుగానే స్పందించారు. తాజాగా లడ్డు వివాదం సుప్రీంకోర్టుకు చేరగా.. కొంత కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది ఎదురైందని చెప్పవచ్చు. కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతీయొద్దు, దేవుడిని రాజకీయం చేయవద్దు అంటూ సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. దీనితో కూటమిపై సోషల్ మీడియా వేదికగా పలువురు ట్రోలింగ్ చేస్తున్న పరిస్థితి ఉంది. ఇదే విషయంపై ప్రకాష్ రాజ్ తాజాగా ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ సారాంశం ఏమిటంటే.. కొత్త భక్తుడికి పంగనామాలెక్కువ ! .. కదా ? ఇక చాలు ప్రజల కోసం చెయ్యవలసిన పనులు చూడండి. దేవుణ్ణి రాజకీయాల్లోకి లాగకండి%ొ% జస్ట్ ఆస్కింగ్ అని ఉంది. అంటే పరోక్షంగా ఈ మాటలు పవన్ కు చెప్పారని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. కొత్త భక్తుడు అంటే పవన్ అని, డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్.. ఇక ప్రజల కోసం చెయ్యవలసిన పనులు చూడాలని, దేవుణ్ణి రాజకీయాల్లోకి లాగవద్దన్నట్లు ప్రచారం సాగుతోంది. మొత్తం మీద ఎవ్వరు వదిలినా.. నేను వదలను అన్న రీతిలో ప్రకాష్ రాజ్ ట్వీట్ ల వర్షం కురిపిస్తుండగా.. ఇక ఈ విషయంపై పవన్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# మిమ్మల్ని వదిలే ప్రసక్తే లేదు

## చేయరాని నేరాలు చేశారు

## ప్రతి నెలా జీతాలు, పెన్షన్లను చెల్లిస్తున్నాం

## ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికే పెన్షన్

## వైసీపీ పాలనలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదు

## వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం

## కర్నూలు జిల్లాలో సీఎం పెన్షన్ల పంపిణీ

కర్నూలు,



గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా పుచ్చకాయలమడలో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాం. అధికారులు ప్రతి నెలా ఒకటో తేదీన మీ ఇంటికి వచ్చి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇదే విధంగా భవిష్యత్ లో కూడా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. గత వైసీపీ పాలనలో ఉద్యోగులకు కూడా జీతాలు సరిగ్గా ఇవ్వలేదు. కానీ, కూటమి పాలనలో అలాంటి సమస్యే లేదు. వారికి ప్రతి నెలా జీతాలు, పెన్షన్లను చెల్లిస్తున్నాం. రాయలసీమను అభివృద్ధి చేసి తీరుతాం. ఈ ప్రాంతాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కు శ్రీకారం చుట్టాలనుకుంటున్నాం. గ్రామాల్లో వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి చేయడంతో రాయలసీమ ప్రాంతంలో 7.5 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అదేవిధంగా సొంతూరులోనే ఉండి ఉద్యోగం చేసే అవకాశం మీకు కలుగుతుంది' అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. 'మళ్లీ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేశాం. వైసీపీ చేసిన పాపాలు ప్రజలకు శాపంగా మారాయి. వైసీపీ దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోయారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేకుండా చేశారు. వైసీపీ చేసిన తప్పిదాలు ఇంకా వెంటాడుతున్నాయి. పాసు పుస్తకాల మీద కూడా వాళ్ల బొమ్మలు వేసుకున్నారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక పట్టా పాసు పుస్తకాల మీద రాజముద్ర తీసుకొచ్చాం. అన్న క్యాంటీన్లను మూసివేశారు. గత పాలకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. చేయరాని నేరాలు చేశారు.. రాష్ట్రాన్ని దోచుకున్నారు. రాష్ట్ర ఖజానాను పూర్తిగా దోచుకెళ్లారు' అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు.'గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చుక్కలు చూపించింది. గతంలో సీఎం మీటింగ్ ఉందంటే చాలు ప్రజలకు నరకం కనిపించేది. ఆయన కోసం అధికారులు పరదాలు కట్టేవారు.. చెట్లను నరికేసేవారు. మొత్తం పరిస్థితి దారుణంగా ఉండేది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. వారి ఐదేళ్ల పాలనలో ఒక్క ఎకరానికి సాగు నీరందించలేదు. ప్రభుత్వానికి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలకు సంబంధించినవే ఉన్నాయి. రీ సర్వే పేరుతో ప్రజల భూముల సరిహద్దులను పూర్తిగా చెరిపివేశారు. వైసీపీ నేతలు ఇష్టానుసారంగా పేదల భూములను ఆక్రమించుకున్నారు. అందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేశాం' అని ఏపీ సీఎం అన్నారు.

# పెట్రోల్ బంకులను కూడా హైడ్రా కూల్చివేయాలి

సిద్దిపేట,

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తాజాగా హైడ్రాపై మరోసారి స్పందించారు. మంగళవారం ఆయన సిద్ధిపేట జిల్లా తొగుట మండలం తుక్కపూర్ లోని మల్లన్న సాగర్ ను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమంగా పలు పెట్రోల్ బంకులు వెలిశాయని, వాటిపై కూడా హైడ్రా కొరడా ఝుళిపించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ఇటు పలు ప్రైవేట్ కాలేజీలను కూడా అక్రమంగా ఏర్పాటు చేసి, వాటిని నడిపిస్తున్నారని.. వాటిపై కూడా హైడ్రా ఫోకస్ చేసి, వాటిని డిమాలిష్ చేయాలన్నారు. 'హైడ్రాపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. హైడ్రా విషయంలో లేనిపోని ఆరోపణలు చేసి తెలంగాణను అల్లకల్లోలం చేసే యోచనలో కేటీఆర్, హరీశ్ రావులు కుట్రలు పన్నుతున్నారు. అందుకే వారు ఆందోళనల పేరుతో హైడ్రామా చేస్తున్నారు. హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో కొంతమంది బీఆర్ఎస్ నేతలకు కాలేజీలు, పెట్రోల్ బంకులు అక్రమంగా ఉన్నాయి. వాటిన్నిటినీ పేదల పేర్లతో అక్రమంగా నిర్వహిస్తున్నారు. వీటిపై కూడా హైడ్రా ఫోకస్ పెట్టి, కూల్చివేయాలి. చెరువులను, నాలాలను, ప్రభుత్వ భూములను రక్షించాలనే మంచి ఉద్దేశంతో హైడ్రాను ప్రభుత్వం ప్రారంభిస్తే బీఆర్ఎస్ నేతలు కావాలనే విష ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా, అవమానకరంగా పోస్టులు పెడుతున్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాకు గురయ్యాయి. వారి పాలనలో ఏ పని జరగాలన్నా కమీషన్లు కంపల్సరీ. మీరు ఎక్కడా కూడా కమీషన్లు తీసుకోలేదని.. కేటీఆర్, హరీశ్ రావు ప్రమాణం చేయగలరా..?' అంటూ మైనంపల్లి సవాల్ విసిరారు. 'హైడ్రాపై హరీశ్ రావు మాట్లాడుతుంటే నాకు నవ్వొస్తుంది. కోల్లూరులో పేదల ప్రజల ఇళ్లను బుల్డోజర్లతో హరీశ్ రావు స్వయంగా కూల్చివేయించాడు. ఇప్పుడు తాను సుద్దపూస లెక్క హైడ్రా బుల్డోజర్లకు అడ్డం పడుకుంటా అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు. మీ పాలనలో రైతులను పోలీసులతో కొట్టించారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు


బుధవారం 02-10-2024





## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**పేదలకు అండగా కూటమి ప్రభుత్వం- టిడిపి రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి**





పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 1.

దోర్నాల మండలం లోని అన్ని గ్రామాలలో ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీ ఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి.ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 6 గంటల నుండి అధికారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్నిచేపట్టారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి బట్టు.సుధాకర్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపించేసామన్నారు.దేశ చరిత్రలోపింఛన్ పంపిణీ చేయడము,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు.పింఛన్లు పంపించడంలో చరిత్ర సృష్టించారని, పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం ఉందన్నారు.ఈ కార్యక్రమంలోఅధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కథకానిపల్లె గ్రామం, రామచంద్ర కోట గ్రామాలలో పొలం పిలుస్తుంది






పెద్ద దోర్నాల అక్టోబర్ 1.

పెద్దదోర్నాల మండలం కటకాని పల్లె, రామచంద్ర కోట గ్రామాలలో పొలం పిలుస్తుంది. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామాలలో సాగుచేసిన పత్తి, మిరప పంటలను మంగళవారం పరిశీలించారు. వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ రైతులు వేప పగింజల కషాయం తయారు చేసుకోవాలన్నారు. కషాయాన్ని తయారు చేసుకునే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు.పంటలో తామర పురుగు నివారణకు వేప గింజల కషాయం పిసికారి చేయాలన్నారు. పసుపు పచ్చని, జిగురు ఆటలు ఎకరానికి10 చొప్పున ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర కోట గ్రామ సర్పంచి దర్శనం. యోహాను, గ్రామ కన్వీనర్ మునగంటి. సుబ్బరాయుడు.ఏపీ సిఎన్ఎఫ్, కటకానిపల్లె, రామచంద్ర కోట యూనిట్ పరిధిలోని సిబ్బంది,గ్రామ ఉద్యాన సహాయకులు డి. శ్వేత. పశుసంవర్ధక శాఖ,సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన



పత్తికొండ నీలగిరి వార్త,(01 అక్టోబర్)

కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం, పుచ్చకాయలమాడలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి సీఎం పింఛన్లు అందజేశారు.ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లలతో సరదాగా ముచ్చటించారు.బాధితులు,దివ్యాంగుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు తీసుకెళ్లి ప్రజల జీవన ప్రమాణాలు పెంచి వారు ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు సీఎం పర్యటనకు జిల్లా నుండి ఎమ్మెల్యేలు మంత్రులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# సర్వం..కల్తీమయం..?

**కల్తీ ఆహార పదార్థాలకు కేరాఫ్ ప్రకాశంజిల్లా..?**

**ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఉద్యోగుల కొరత**

**తనిఖీలు లేక పెరుగుతున్న కల్తీ సరుకులు..!**

**కనిపించని...జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్..?**

బ్యూరో ఇంచార్జి : నీలగిరి వార్త

మార్కెట్‌లో రోజురోజుకూ ఆహార పదార్థాల కల్తీ రాజ్యమేలుతోంది. ప్రతిదాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నా తనిఖీలు చేసి పట్టుకొనే వారు లేకపోవడం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కేంద్రంలో గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఉన్నా అక్కడ ఉద్యోగుల కొరత ఉండడంతో కల్తీ వ్యాపారం మూడు పువ్వులు,ఆరు కాయలుగా సాగుతోంది. ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టాల్సిన శాఖలో ఉద్యోగులు లేకపోవడంతో ప్రజలకు ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది.పట్టణాలలోని ప్రజల ప్రాణాలకు భరోసా లేకుండాపోయింది.తాగునీరు మొదలు రోగమొస్తే జబ్బును నయం చేసేఔషధాల్లోనూ కల్తీ.మార్కెట్లో దొరికే వస్తువు అసలా..?నకిలీనా..?అని వినియోగదారులకు అంతుచిక్కకుండా వ్యాపారులు కల్తీ చేస్తున్నారు.స్వచ్ఛత లేని,కల్తీ ఆహార పదార్థాలు తినడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వైద్యులు చెబుతున్నారు.కల్తీ పదార్థాలు తిని ఆస్పత్రుల పాలవుతున్న కేసుల సంఖ్య ఇతర జిల్లాలలో పోల్చుకుంటే మన జిల్లాలో ఎక్కువగా నమోదవుతున్నట్లు తెలుస్తోంది.

ఇంత జరుగుతున్నా జిల్లాలో ఆహార కల్తీ నిరోధక (ఫుడ్ ఇన్‌స్పెక్టర్) శాఖ మాత్రం కళ్లు తెరవడం లేదు. జిల్లాలో జిల్లాలో కల్తీ వ్యాపారం జోరుగా సాగుతున్నా పట్టించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉంది.పదేళ్ల కాలంలో సూమారుగా 5,183 నమూనాలు సేకరించిన అధికారులు..కేవలం 197 కేసులు నమోదు చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.కల్తీ వ్యాపారంలో ఆరితేరిన కొందరు వ్యాపారులు వినియోగ దారులకు గుర్తించలేని విధంగా అన్నింట్లో కల్తీ చేస్తున్నారు. పంటలు పండక..పంట చేతికందక..ఆర్థికంగా దెబ్బతిన్న రైతుల దుస్థితిని అవకాశంగా మలుచుకున్న కొందరు వ్యాపారులు అసలు సరుకును కల్తీ చేసి తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు వస్తుందని భావించిన వినియోగదారులు ముందు వెనకా ఆలోచించకుండానే ఆహార పదార్థాలు కొనుగోలు చేస్తున్నారు.చాలా చోట్ల 'కల్తీ 'పై అవగాహన లేని ప్రజలు



నాణ్యతలేని సరుకులు తిని ఆస్పత్రి పాలవుతున్నారు..

**అడ్రస్ లేని ప్రభుత్వ ఫుడ్ క్వాలిటీ అధికారులు..?**

కల్తీని అరికట్టాల్సిన అధికారులు ఎక్కడుంటారు..? కల్తీ పదార్థాల విక్రయం గురించి ఎవరికి..?ఏ నెంబర్ పై..?ఎలా ఫిర్యాదు చేయాలో ఫిర్యాదుదారులకు అసలే తెలియదు.కల్తీ పై ప్రజల్లో అవగాహన కల్పించలేని అధికారులు..కనీసం కల్తీ పై సమాచారం ఇవ్వాలని కూడా ప్రజలకు వివరించడంలో విఫలమయ్యారు.గ్రామాల పరిస్థితిని పక్కనబెడితే.. జిల్లా కేంద్రమైన ఒంగోలుతోపాటు పట్టణ ప్రాంతాలైన కనిగిరి, చీమకుర్తి, మార్కాపురం, అద్దంకి,పొదిలి,దర్శి,యర్రగొండపాలెంలోనూ కల్తీ వ్యాపారం జోరుగా జరుగుతోంది.అయినా అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారుల తనిఖీలేవీ..?**

ఫుడ్ఇన్‌స్పెక్టర్ జిల్లా కేంద్రాన్నికే తటస్థం అవకుండా కనిగిరి, చీమకుర్తి, పొదిలి వివిధ ప్రాంతంతో పాటు మార్కాపురం, యర్రగొండపాలెం వంటి ప్రాంతాల్లోని షాపులను తనిఖీ చేయాలి.గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌హౌజిల్లా పర్యవేక్షణతోపాటు ముఖ్యంగా చీమకుర్తి,యస్ యన్ పాడు,పొదిలి వంటి ప్రాంతాల్లోని షాపుల్లో తనిఖీ చేయాలి.కానీ ఆయా ప్రాంతాల్లో తనిఖీలు మాత్రం జరగడం లేదు.ఎవరైన నేరుగా కలిసి ఫిర్యాదులిస్తేనే తప్ప నమూనాలు సేకరించరు.తర్వాత సేకరించిన నమూనాను ఒంగోలులోని ల్యాబోరేటరీకి పంపుతారు.అక్కడ ఆ పదార్థంలో కల్తీ ఉందని తేలితే షాపు యజమాని పై కేసు నమోదు చేస్తారు.సిబ్బంది కొరత వల్ల అనుకున్న లక్ష్యం మేరకు తనిఖీలు చేయడం లేదని జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.జిల్లాలో ఆహార,నిత్యావసర వస్తువుల్లో 'కల్తీ'ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



**సరుకులు కల్తీ ఇలా......**

అల్లం వెల్లుల్లి పేస్ట్ మార్కెట్‌లో కిలో ధర 150 ఉంది. కొందరు వ్యాపారులు అల్లం వెల్లుల్లి పేస్ట్‌లో అరటిగెల,ఆలుగడ్డ పేస్ట్ చేసి కిలో రూ.80కు విక్రయిస్తున్నారు.పెసరపప్పులో మోట్‌పప్పు కలిపి విక్రయిస్తున్నారు.మార్కెట్‌లో పెసరపప్పు రిటైల్ ధర కిలో రూ.120 ఉంది.కానీ ఇందులో కిలో రూ.70లు ఉన్న మోడ్ పప్పు కలిపి అమ్ముతున్నారు.కందిపప్పు ధర మార్కెట్‌లో రూ.86 ఉంది. కందిపప్పును పోలి ఉండే రూ.35 కిలో ఉన్న బఠ్రిపప్పును కలిపి విక్రయిస్తున్నారు.మార్కెట్‌లో గసగసాలు కిలో ధర రూ.500 వరకు ఉంటుంది.గసగసాల మాదిరిగా ఉండే రూ.120కిలో ఉన్న రాజ్‌గిరాను కలుపుతారు.

శనగపిండి ధర కిలో 70 ఉంది.అందులో బటానీ పప్పు కిలో రూ.36 కలుపుతారు.బిర్యానీ,బగార వంటలకు ఉపయోగించే జాయ్‌పత్రి మార్కెట్‌లో కిలో రూ.2,400,పువ్వు 800 ఉంది. అందులో రూ.వెయ్యి ఉండే రాంపత్రిని కలిపి విక్రయిస్తారు. పురుగులు పట్టిన గోధుమలను గిర్నీలో వేసి పిండి పట్టిస్తారు. పల్లినూనె కిలో ధర(ప్యాకెట్) రూ.96..విడిగా రూ.75 ఉంది. దీంతో రూ.21లు తగ్గించాలనే ఉద్దేశంతో వినియోగదారులు చాలామంది విడిగా కొనుగోలు చేస్తున్నారు.దీన్ని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు పల్లినూనెలో పామాయిల్..కాటన్‌సీడ్ ఆయిల్ సోయాబీన్ నూనెలు కలిపి విక్రయిస్తున్నారు.పసుపులో రంపపొడి కలుపుతున్నారు.పెరుగు గట్టిగయ్యేందుకు అందులో వరి పిండి కలుపుతారు.జిలకర్ర కిలో రూ.180 ఉంది. అందులో రూ.85 ధర ఉన్న సోంపు కలుపుతారు.బీపీటీ బియ్యం ధర క్వింటాలుకు రూ.3,600 ఉంది.అందులో తక్కువ ధర కలిగిన రేషన్ బియ్యాన్ని రీ సైకింగ్ చేసి కలుపుతారు. పాలలోనూ పౌడర్ కలుపుతూ వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు.

# ప్రకాశంజిల్లాలో పడకేసిన పారిశుద్ధ్యం..?

**ఎక్కడ చూసినా కుక్కల భయం..కోతుల బెడద..!**

**ప్రజారోగ్యం పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి..!**

**సమస్యల వలయంలో జిల్లా ప్రజలు..?**

**జిల్లాలో దోమల హంగామా..?**

**పనిచేయని ఫాగింగ్ మిషన్ లు..!**

**ప్రజాప్రతినిధులు ఎక్కడ..?**

బ్యూరో ఇన్చార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

వారంతా ప్రజాప్రతినిధులు.వారిని నమ్మి ఓటేసిన ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని భరోసానివ్వాల్సిన నాయ




కులు.. వర్షాకాలం వచ్చిందంటే చాలు..సీజనల్ వ్యాధులు ప్రజల పై పడగ విప్పుతాయి.అతిసారం,విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.అయినప్పటికీ ప్రజారోగ్యం పై ప్రభుత్వ జిల్లాయంత్రంగం తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తోంది. పారిశుధ్య నిర్వహణ,శుద్ధ జలాల అందించడం పై ఆయా శాఖలు దృష్టి పెట్టడం లేదు. ఇక గ్రామాల పరిస్థితి అయితే మరింత అధ్వానంగా తయారైంది.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఒకవైపు కుక్కల భయంతో,మరొకవైపు కోతుల బెడదతో ప్రతిక్షణం ప్రజలు భయాందోళనలతో ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని బ్రతకాల్చి వస్తుందంటూ ప్రజా పాలకుల నిర్లక్ష్యం పై ప్రజలు కన్నెర చేసి చూస్తున్నారు.గత వైసీపీ సర్కార్ పాలకుల హయాంలో కూడా పంచాయతీలకు నిధుల్లేక పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది.ప్రజల ప్రాణాలుపోతున్నా ప్రభుత్వానికి మాత్రం ఏం పట్టడం లేదు.ప్రకాశంజిల్లా నిత్యం ఏదో సమస్య ప్రజలను వెంటాడుతూనే ఉంది.అసలే వర్షాకాలం సిజనల్ వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు.ఆయా గ్రామాలలో హంగామా చేస్తున్న దోమలు.మరికొన్ని చోట్ల దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ మిషన్ కూడా ఇవ్వడం జరిగింది.కానీ అది మున్నాల ముచ్చటగానే మారింది.ఒకసారి మాత్రమే జిల్లాలో గల ఆయా పట్టణాలలో మాత్రమే ఫాగింగ్ చేయడం జరిగింది.ఇప్పటివరకు గ్రామస్థాయిలో దాని ఊసేలేదు.

# "ప్రకాశం" ప్రకసించేదెన్నడూ..?

**కుల రాజకీయాలతో కంపు కొడుతుంటే..?**

**ముహూర్తాలే తప్ప..ముందుకు సాగని వెలిగొండ..!**

**నిరుద్యోగం..కరువు..ఆకలి చావులు..వలసలు తప్ప..?**

**సమస్యలను సృష్టించే సమస్య " నిరుద్యోగిత "**

**పేదరికానికి కారణం " అధికారుల పనితీరే "**

బ్యూరో ఇంచార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

'ప్రకాశం'లో సహజ వనరులకు కొరతలేకున్నా పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి వెలుగు రేఖలు ప్రసరించడం లేదు.ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉందన్న కారణంతోహౌప్రకాశంజిల్లా ఏర్పాటు చేశారు.అయితే ఏ క్షణాన జిల్లా పురుడు పోసుకుందో కానీ.. ఇప్పటికీ అభివృద్ధి సాధించలేక పోయింది. నిరుద్యోగం.. కరువు..ఆకలి చావులు..వలసలు తప్ప చెప్పుకోవడానికి ఏమీ మిగల్లేదు.నాలుగున్నర దశాబ్దాలుగా ఇదే పరిస్థితి. ప్రకాశంజిల్లా శాశ్వత అభివృద్ధి,ఉపాధి మార్గాల పెంపునకు ఉపకరించే ఒక్క ప్రాజెక్టును కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయకపోగా,అప్పటికే మంజూరైన వాటి పనుల్లోనూ పురోగతి



కరువైంది.జిల్లా ప్రజలకు, ప్రత్యేకించి పశ్చిమ ప్రాంతానికి అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టును 2022 అక్టోబర్ 20 తేది నాటికీ నీరిస్తామని ప్రకటించి యేడాది పూర్తియితే తొలి టన్నెల్ తవ్వకం పూర్తయినా ఇప్పటికీ నీరివ్వలేకపోయారు.

**పేదరికానికి కారణం " పేదరికమే "**

పేదరికం ఒక సామాజిక,ఆర్థిక సమస్య.ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది.సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం,గృహవసతి,దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు.పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు.

**దొనకొండ కారిడార్‌లో కదలిక కరువు..!**

రాష్ట్ర విభజన అనంతరం రాజధానిగా ప్రచారం సాగిన దొనకొండ వద్ద గత టీడీపీ ప్రభుత్వం మెగా ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు నిర్ణయించింది.కొన్ని మౌలిక సదుపాయాల కల్పన,వివిధ పరిశ్రమల ఏర్పాటుకు కంపెనీలు రాకపోకలు, నిత్యం కళకళలాడుతూ కనిపించిన దొనకొండ ప్రాంతం వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నేడు వెలవెలపోతున్నది. ఇక గత ప్రభుత్వం మంజూరు చేసిన రాగమక్కపల్లి, మాలకొండపురంలలో ఎంఎస్ఎంఈ పార్కులతో పాటు ఇతర చిన్న,మధ్య తరహా పారిశ్రామిక వాడల అభివృద్ధి ముందుకు సాగిన పరిస్థితి లేదు.

**సమస్యలను సృష్టించే సమస్య " నిరుద్యోగిత "...**

ఒక దేశ ప్రగతికి అవరోధంగా నిలిచే ప్రధాన సమస్యల్లో నిరుద్యోగం ఒకటి.చేయడానికి పని లేక.. ఉపాధి లేక అర్హతలుండి కొందరు,అర్హతల్లేక మరికొందరు నిరుద్యోగితను ఎదుర్కొంటున్నారు. మరెన్నో ఇతర సమస్యలను సృష్టించే ఈ నిరుద్యోగితకు కారణాలనేకం.

**ముహూర్తాలే తప్ప..ముందుకు సాగని వెలిగొండ..!**

జిల్లాలో శాశ్వత అభివృద్ధి పథకాలు,ప్రాజెక్టుల్లో పురోగతి కరువైంది.ఉపాధి మార్గాల పెంపు,ప్రజల జీవన పరిస్థితులు మెరుగునకు ఉపకరించే మౌలిక సదుపాయాల కల్పన ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ కాలంలో మాటల్లో తప్ప చేతల్లో కనిపించడం లేదు. ఈ ప్రభుత్వం ఏర్పడి ఇంచుమించు నాలుగేళ్లు పూర్తివుతున్నా జిల్లా అభివృద్ధి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఉంది.జిల్లా శాశ్వత అభివృద్ధి పథకం వెలుగొండ ప్రాజెక్టు పురోగతి పై నిరుద్యోగం,పేదరికం వంటి సమస్యల పరిష్కారముల కొరకు నేటి అధికార పార్టీ నేతలు

# బిఆర్ఎస్ నాయకుడు ముత్యాల చందు మరణం పార్టీకి తీరని లోటు

**ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్**





**జహీరాబాద్ నీలగిరి వార్త 01:**
జహీరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య భర్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల చందు అకాల మరణంపై జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ డిసిఎం ఎస్ చైర్మన్ శివకుమార్‌లు ఆయన నివాసానికి వెళ్లి బౌతికగాయానికి నివాళులర్పించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్, బి అర్ ఎస్ పార్టీ కుటుంబసభ్యులతో కలిసి చందు గారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆయన మరణం బిఅర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొ న్నారు.ఆయన మృతి పట్ల బిఆర్ఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ అంతిమ యాత్రలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడవల్లి ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 1.**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎడవల్లి యందు బతుకమ్మలను పురస్కరించుకొని, స్కూల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పువ్వులను, ఆకులను తీసుకువచ్చి అందమైన బతుకమ్మలను పేర్చడం జరిగింది. తర్వాత బతుకమ్మ పాటలకు డాన్సులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి , ఉపాధ్యాయ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లా , ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామస్తులు కూడా పాల్గొనడం జరిగినది.

# 5 కేజీల ఎండు గంజాయి స్వాధీనం



**ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 1**
డిప్యూటీ కమీషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఖమ్మం జి.జనార్ధనరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి జి.నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ముదిగొండ ఇండస్ట్రియల్ ఏరియా లో నిర్వహించిన తనిఖీలలో ఒక వ్యక్తి నుండి సుమారు (5.100) కేజీల ఎండు గంజాయిని స్వాధీన పరుచుకొనుట జరిగినది. పట్టుబడిన వ్యక్తి పాలకుర్తి గ్రామం,పెద్దపల్లి, ప్రాంతానికి చెందినవారు. ఇతను ఎండు గంజాయిని ఆంధ్రప్రదేశ్ లోని చెట్టి నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు తెలిసింది. పట్టుబడిన వ్యక్తి వివరాలు అడపా అరుణ్ కుమార్ గా గుర్తించినారు. ఇట్టి దాడులలో ఎక్సైజ్ అధికారులు కె.జగన్నాధరావు (ఎస్ హెచ్ ఓ), టీ.లత (పి మరియు ఈఎస్ఐ), మరియు సిబ్బంది పి.శ్రీనివాస్ (పి మరియు హెచ్ సీ), వెంకటేశ్వర్లు,లాలూ, రామారావు, హరీష్, బలరాం లు పాల్గొన్నారు.

# ఉత్తమ రక్త దాతగా ప్రభుత్వ ఉపాధ్యా యుడు మహ్మద్ జమీల్ అహ్మద్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**



జాతీయ స్వచ్ఛంద రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు జిల్లా ప్రభుత్వ వైద్యశాల కామారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎల్లారెడ్డి వాస్తవ్యులుమహ్మద్ జామీల్ అహ్మద్ రెడ్ క్రాస్ డివిజనల్ సెక్రటరీ ఇప్పటి వరకు 26 సార్లు స్వచ్ఛందంగా రక్త దానం చేయడమే కాకుండా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు శస్త్ర చికిత్సలకు కావలసిన రక్తాన్ని అందించడం కోసం అనేక రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు,మరెందరో యువకులను ప్రోత్సహించి. రక్త దానం చేసేటట్లు ప్రోత్సహించినందుకు కామారెడ్డి జిల్లా ఉత్తమ రక్త దాత అవార్డు ను కామారెడ్డి మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ రాంసింగ్, మెడికల్ కాలేజీ వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బన్సిలాల్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫరీద మేడమ్ గర్ల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు పలువురు ఉపాధ్యాయులు,మిత్రులు అభినందించారు.

# డిజిటల్ క్రాప్ బుకింగ్ తమపై తీవ్ర పని భారం కలిగించేల ఉంది

**రైతు నేస్తం - వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన ఏఈఓలు**





**జహీరాబాద్ నీలగిరి వార్త 01:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ) అందరూ "డిజిటల్ క్రాప్ బుకింగ్ (డీసీఎస్)" అనేది ఏ ఈఓల పై తీవ్ర పని బారం కలిగించేధిక ఉందని అలాగే క్షేత్ర స్థాయిలో డీసీఎస్ పైలట్ ప్రాజెక్టు లో చేసినప్పుడే వివిధ జిల్లాల్లో ఏఈఓ లు గాయాల పాలు కావడం, కరెంట్ షాక్ లకు గురి కావడం జరిగిందని గత వారం రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఐతే మిగితా రాష్ట్రాలలో లాగా మన తెలంగాణ లో కూడా ప్రైవేటు ఏజెన్సీ లతో డీసీఎస్ చెపించగలరని ఏ ఈ ఓ లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు. ఇది ఇలా ఉండగా డీసీఎస్ తప్ప మిగితా రెగ్యులర్ విధులు అన్ని ఏఈఓ లు తమ తమ క్లస్టర్ లలో నిర్వహిస్తున్న కూడా అన్ని జిల్లాల అధికారులు ఏఈఓ లు అందరూ గైర్హాజరు అవుతున్నారని వ్యవసాయ కమిషనర్ లకి పంపిస్తున్నారు. దీన్ని నిరసిస్తూ ప్రతి జిల్లాలో మంగళవారం జరిగే రైతు నేస్తం - వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి నల్ల బ్యాడ్జి లతో హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఈఓ సంఘం ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్, సలహాదారు ప్రవీణ్ కుమార్, రాజు, వీరేందర్, మనోహర్, స్రవంతి, శివప్రియ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ మన్యం రమేష్ బాబు

**అధ్యక్షుడిగా గెలుపొందిన రమేష్ బాబుని శాలువాతో సత్కరించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపిన ముదిగొండ మండల పశువైద్యాదికారి డాక్టర్ అశోక్**



**ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 1**
తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా డాక్టర్ మన్యం రమేష్ బాబు, జనరల్ సెక్రెటరీగా డాక్టర్ గంధం నాగయ్య గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం శాంతినగర్ హైదరాబాద్‌లో జరగగా మన ప్యానెల్ నుండి పోటీ చేసిన 12 మంది అభ్యర్థులకు 12 మంది క్లీన్ స్వీప్ తో గెలు పొందారు.. మొత్తం 678 మంది డాక్టర్లు ఉండగా మొత్తం 66 ఓట్లు పోలయ్యాయి.. ప్రెసిడెంట్ అభ్యర్థిగా గెలుపొం దిన డాక్టర్ మన్యం రమేష్ బాబుకి 399 ఓట్లు పడగా ప్రత్యర్థి అభ్యర్థి డాక్టర్ ఎం నాగరాజు యాదవ్ కి 24 ఓట్లు పోలయ్యాయి 195 ఓట్ల భారీ మెజారిటీతో గెలు పొందారు.. ఈ సందర్భంగా ముదిగొండ మండల కేంద్రం లోని వెటర్నరీ హాస్పటల్ నందు వారిని శాలువాతో సత్కరించి పూల బొకేతో అభినందించి ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదిగి అందరికీ అండగా ఉండాలని ముది గొండ మండల పశువైద్యాధికారి డాక్టర్ పి అశోక్ కోరారు.అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ మారం శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా డాక్టర్ గంధం నాగయ్య, కోశాధికారిగా శ్రీధర్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి డాక్టర్ కౌలూరి విజయలక్ష్మి, డాక్టర్ జనార్దన్ లకావత్, డాక్టర్ వడ్డేపల్లి రమేష్, లు గెలు పొందగా జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ కేతావత్ భాను నాయక్, డాక్టర్ నెల్లికొండ శ్రావణి గౌడ్, డాక్టర్ కందల సంతోష్ రెడ్డి, డాక్టర్ పూదూరి రాజ్ కుమార్ లు గెలుపొందారు.. గెలుపొందిన ప్రెసిడెంట్ డాక్టర్ మన్యం రమేష్ బాబు మాట్లాడుతూ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల హక్కుల పోరాటానికై సంక్షేమానికి మరియు గౌరవం పెం పొందించే విధంగా కృషి చేస్తానని అన్నిటికంటే ముఖ్యంగా ఎన్నోఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిపార్ట్మెంట్ పునర్వ్యవస్థీకరణ ఫైల్‌ని మరియు ఇతర ప్రధాన సమస్యలను ప్రభుత్వ సహ కారంతో సాధించుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి అశోక్ డి.ఎల్.డి.ఏ ఈఓ - డాక్టర్ కిషోర్ జెవీఓ ఇందిరమ్మ, విఏ కల్పన, అటెండర్లు మనిదీప్,ఇమ్రాన్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# న్యూప్రజ్ఞా హైస్కూల్ నందు ఘనంగా మందస్తు బతుకమ్మ సంబరాలు

**తెలంగాణసాంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు**

**పాఠశాలకరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి**

**మునగాలప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01**
మునగాల: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతూ, ప్రకృతిని పువ్వులని దేవతలుగా కొలిచి ఆడి పాడి పూజించే బతుకమ్మ పండుగ ఉత్సవాల సాంప్రదాయాన్ని పాఠశాల విద్యార్థులకు తెలియచేయడంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రజ్ఞ పాఠశాల నందు ముందస్తు బతుకమ్మ సంబరాలు వేడుకల్ని పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో తయారై రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మలు ఉంచి బతుకమ్మల చుట్టూ బతుకమ్మ చప్పట్లు నృత్యలతో ఆడిపాడుతూ, కోలాటపు ఆటపాటల మధ్య ఉత్సాహంగా బతకమ్మ వేడుకల్ని సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ ఉత్సవాల విశిష్టతను మన భవిష్యత్తు తరాలకు తెలియజేయడం కోసం తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ఇలాంటి వేడుకల్ని పాఠశాలలో నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయం ఆచార వ్యవహారాలు మన పూర్వీకుల కట్టుబాట్లు పండుగలు వాటి విశిష్టతను మన భవిష్యత్తు తరాలైన మన పిల్లలకు విద్యార్థులకు తెలియజేయడంతో పాటు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో విద్యార్థులు అందరి మధ్య స్నేహ పూర్వక ఐక్యమత్యం భక్తి భావం వికసిల్లుతుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# ముందస్తు బతుకమ్మ సంబరాల వేడుకలు

**జహీరాబాద్ నీలగిరి వార్త 01:**




జహీరాబాద్ పట్టణ పరిధిలోని అరుణ హై స్కూల్‌లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం తెలంగాణ సంస్కృతికి ప్రతీక ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ పురస్కరించుకొని ముందస్తు సంబరాలను అరుణ హై స్కూల్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణలో ఘనంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగకు మొదటి స్థానం ఉంటుందని, తెలంగాణ ప్రజల సంస్కృతి, పండుగలను విద్యార్థులకు తెలియజేయడం కొరకు పాఠశాలలో ప్రతి సంవత్సరం వేడుకలు నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. విద్యార్థులు వారి ఉపాధ్యాయురాలతో కలిసి ఆటపాటలతో ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ఆటపాటల్లో పాల్గొన్న విద్యార్థిని లకు ప్రథమ తృతీయ బహుమతులు అందజేశారు. ముందస్తు బతుకమ్మ సంబరాలకు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షులు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి





**జహీరాబాద్ నీలగిరి వార్త 01:**
టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గాంధీ భవన్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ చైర్మన్లతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కార్పొరేషన్ చైర్మన్లను ఉద్దేశించి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్ష పదవి అంటే ఆశమాషి కాదని, ఈ పదవి నాకు దక్కడంతో నా జీవితం ధన్యమైందని అన్నారు. నేను టిపిసిసి అధ్యక్షుని అయినా ఒక కాంగ్రెస్ కార్యకర్తగానే ఉంటాను, మీలోపలే ఉంటాను, మీతోపాటే ఉంటాను నిరంతరం మీ సేవలోనే ఉంటానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచిగా నడుస్తా ఉందని, ప్రజలకు మంచి కార్యక్రమాలు అందిస్తున్నారని ప్రశంసించారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రజలకు చేయాల్సిన సేవలు, ముఖ్యమైన కార్యక్రమాలు వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు.

# అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఎల్లారెడ్డి నియోజకవర్గం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**




ఎల్లారెడ్డి నియోజకవర్గం: ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని గాంధారి, తాడ్వాయి (ఎర్రపహడ్), రామారెడ్డి మండలాలలోని ప్రభుత్వ పాఠశాల మరమ్మతు ల కోసం మరియు సదా శివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి హెల్త్ సబ్ - సెంటర్ బిల్డింగ్ పనుల నిమ్మితం ఎస్‌డిఎఫ్ నిధులు రూ. 35,50,000 మంజూరు చేయటం జరిగింది.వెంటనే ఈ పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

# ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ కంపెనీని ఎత్తివేయాలి

**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని జిల్లా అధికారులు**

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 01:**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి గ్రామం వద్ద 2004 సంవత్సరంలో ప్రత్తి కంపెనీ ఏర్పాటు చేస్తామని ఇక్కడ ఉన్న వారికి ఉద్యోగాలు కూడా ఇస్తామని రంగయ్య పల్లి గ్రామ ప్రజలను మోసం చేసి సర్వే చేసి ఇక్కడ ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ కంపెనీని ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ వల్ల రంగాయపల్లి గ్రామంతో పాటు గౌరారం చుట్టుపక్కల ప్రాంతాల వారికిసంవత్సరంలో కలుగుతున్నాయని అయితే మేము 2013 సంవత్సరంలో ప్రజాభిప్రాయ సేకరణలో ఈ కంపెనీని ఇక్కడి నుండి తొలగించాలని పలుసార్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోక పోవడంతో ఈ కంపెనీ వల్ల జిల్లా ఉన్నతాధికారులకు, కంపెనీ ఎండి కి అధికారుల అండదండలు ఉండడంతో కంపెనీని ఇక్కడి నుండి తొలగించలేక పోయారనీ వారు కంపెనీ యాజమాన్యంపై అధికారులపై మండి పడ్డారు. అలాగే తేదీ 01-07-2024 రోజున ఇదే జిల్లా కార్యాలయానికి వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు కూడా చేశామని వారు ఎద్దేవ చేశారు. ఈ కంపెనీకి హెచ్ఎండిఏ పర్మిషన్ కూడా లేకుండా నడుస్తుందని వారు అన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీని తక్షణమే ఎత్తివేయాలని కోరుతూ మంగళవారం రోజు జిల్లా సంయుక్త కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన,నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రంగాయిపల్లి గ్రామస్థులు మాట్లాడుతూ మా రంగాయి పల్లి గ్రామంలో దాదాపు 5 వేల మంది జనాభా ఉందని,పర్నెస్ కంపనీ,గ్రామానికి అనుకుని ఉండటంతో,ఇండ్లు కూలిపోవ డటం,బోరు మోటార్లు అందులోనే పడిపోవడం, చిన్నారులకు,మహిళలకు, గ్రామ ప్రజలకు విషజ్వరాలు, దద్దుర్లు,మోకాళ్ళు పడిపోవ డం, దురద, మచ్చలు రావడం, మా గ్రామంలో ఉన్న నీళ్లతో స్నానం చేస్తే ఇలాంటి రోగాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మాకు రక్షణ కల్పించడం కోసం జిల్లా కార్యాలయానికి రావడం జరిగిందని వారు అన్నారు. త్రాగడానికి నీళ్లు లేకపోవడం తో ఎక్కడి నుండో మినరల్ వాటర్ తెచ్చుకొని తాగుతున్నా మని వారు అన్నారు.తదితర వ్యాధులు సంక్రమిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ విషయమై గ్రామంలో 2013 సం.లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కోరినప్పటికీ ఏమాత్రం స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సీఎం,మాజీ మంత్రి తదితర ప్రజా ప్రతినిధులను కోరినప్పటికీ కంపెనీపై ఏం చర్యలు తీసుకోలేదన్నారు.





కంపెనీకి సంభందించిన జింక్ ప్లాంట్ వల్ల వ్యవసాయ భూముల్లో పంటలు పండక నాలుగైదు సంవత్సరాలు అవుతుందన్నారు.భూకంపనాలు వచ్చినట్లు రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యంతో ఇంట్లో ఉన్న బిందెలు,పలు రకాల వస్తువులు కిందపడి పోతున్నాయని వారు ఆందోళన చెందారు.200 టన్నుల సామర్థ్యం గల కంపెనీ వల్ల గ్రామానికి తీవ్ర ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలుగుతోందని పేర్కొన్నారు. ఈవిషయమై జిల్లా కలెక్టర్,కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, ఎన్నో సార్లు వినతిపత్రాన్ని సమర్పించి నప్పటికి పట్టించుకోవడం లేదన్నారు.గ్రామం నుండి కంపెనీ ఎత్తివేయాలని, అవసరమైతే వేరే చోట కంపెనీ ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిచో మా ఊరంతా చావులతో కొట్టుమిట్టాడుతూ ప్రాణాలు పోయే ప్రమాద ముందని వారు దుయ్యబట్టారు.ఈకార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మురారి వెంకటేష్,చందు గౌడ్ ప్రసాద్,మహేష్ శివలక్ష్మి, శ్యామల, నర్సవ్వ,ఎల్లవ్వలతోపాటు గ్రామస్తులంతా కలెక్టరేట్ కార్యాలయానికి తరలివచ్చారు.

## వర్ణమాల బతుకమ్మ





శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ప్రాథమిక పాఠశాల తారా నగర్ వీకర్ సెక్షన్ స్కూల్ నందు మంగళవారం నాడు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఇందులో భాగంగా ఉపాధ్యాయుని పద్మజా దేవి వినూత్నంగా ఆలోచించి తెలుగు వర్ణమాల లోని అక్షరాలతో కలువ పువ్వు బతుకమ్మను తయారు చేసింది అలాగే విద్యార్థిని, విద్యార్థులు కూడా పూలతో బతుకమ్మను తయారు చేసి పాఠశాలలో బతుకమ్మ సంబరాలను అంబరాన్ని అందేలా నిర్వహించుకున్నారు విద్యార్థిని విద్యార్థులు తమ పద్మజా దేవి టీచర్ వినూత్నంగా ఆలోచించి బతుకమ్మ ను తయారు చేసింది అని సంబరపడ్డారు.

## జానపద గీతాల పోటీలు





శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అమృత శ్రీ వర్షిణి సాంస్కృతిక సేవా సంస్థ సావిత్రి భాయ్ పూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జానపద గీతాల పోటీలు నిర్వహిస్తున్నామని ఆ సంస్థ అధ్యక్షులు స్వరశ్రీ డాక్టర్ పెట్లు కొండల్ రావు,మెనగాని గోపి తెలియజేశారు ఈ నెల 5వ తేదీన రవీంద్రభారతి లోని కన్ వర్షన్ హాల్ లో ఉదయం 9 గంటల నుండి రాత్రి. 9బీ గంటల వరకు నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు ఈ పోటీల్లో ఎక్కువ మంది పాల్గొని బహుమతులు పొందాలని సూచించారు .పాటలు మీవీ బహుమతులు మావీ అనే శీర్షికతో కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు .మొదటి బహుమతి ఒక జంటకు 10,000, రెండవ బహుమతి 7,000, మూడవ బహుమతి 5,000గా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు ఇవే కాకుండా ప్రోత్సాహక బహుమతి లేడీస్ నుండి నలుగురికి, మగవారి నుండి నలుగురికి ఎంపిక చేసి ఒక్కోకరికీ 1000 చొప్పున అందజేయడం జరుగుతుంది అని తెలిపారు ఇంతటి చక్కటి అవకాశాన్ని గాయనీ గాయకులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు పాల్గొన్న అందరికీ మెమెంటో లు , సన్మాన కార్యక్రమం ఉంటుంది అని డా కొండల్ రావు తెలిపారు.

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి లా హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ డిపార్ట్మెంట్ రంగారెడ్డి జిల్లా ఛైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్

హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్1):



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని టిపిసిసి లా హ్యూమన్ రైట్స్,ఆర్టిఐ డిపార్ట్మెంట్ రంగారెడ్డి జిల్లా నూతన చైర్మన్‌గా నియమితులైన బొడ్డు బిక్షపతి గౌడ్ మంగళవారం తొర్రూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో ఘనం గా సన్మానించినారు. ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి సీఎం రేవంత్ రెడ్డి కి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మధుయాష్కి గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రంగారెడ్డి జిల్లాలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## రుషో కళాశాలలో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి లోని రూషో కళాశాల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉన్న పూలతో పూలనే పూజించే గొప్ప పండుగని బతుకమ్మను కీర్తిస్తూ తెలంగాణలో ప్రత్యేక పండుగ అని గుర్తు చేస్తూ మహిళా మణులకు ఆడబిడ్డలకు అందమైన గుర్తింపు పండుగను తెలియజేశారు ఎంబీఏ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ అధ్యాపకులు రాజ్ కుమార్ బాలయ్య మౌనిక సురేష్ మోహన్ ఏఈఓ లు సత్యం శ్రీనివాస్ ఆంజనేయ ప్రసాద్ ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో దుస్తులు ధరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ మరియు చైర్మన్ పెరియాల దేవేందర్ రావు కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .



## సిసి రోడ్ సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం

### కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నేతాజీ నగర్ కాలనీలో సాయిబాబా గుడి కాలనీ లోని వివిధ గల్లీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలపై తక్షణమే పరిష్కారం చేయాలంటూ త్వరితగతిన పూర్తి చేయించాలని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నేతాజీ నగర్ లో నెలకొన్న డ్రైనేజ్ సిసి రోడ్లు వర్క్ ప్రారంభించి నేతాజీ నగర్ లో నెల కొన్న సమస్యలని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. వారికి నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి జోనల్ కమిషనర్ కి నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కి కాలనీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యాయులు రాయుడు, కే నరసింహా యాదవ్ సాయిబాబా గుడి ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప లో సీసీ రోడ్డు, డ్రైనేజీ వివిధ సమస్యలపై పర్యటించి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . రాజీవ్ గృహకల్ప బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. పాదయాత్రల ద్వారా ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదరీగా పనిచేస్తున్నట్లు తెలిపారు. నేరుగా బస్తి వాసులను కలుసుకుని స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు తమ బస్తీలో డ్రైనేజీ, త్రాగునీటి పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టిన తరువాత రోడ్డు నిర్మాణం చెప్పట్టాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ..రాజీవ్ గృహకల్ప లో దాదాపుగా సీసీ రోడ్లు పూర్తవ్వగా మిగిలిన కొన్ని చోట్ల నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ, త్రాగు నీటి పైప్ లైన్ ఏర్పాటు సాధ్యసాధ్యలను పరిశీలించి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. బస్తిల్లో పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగల అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీలలో, కాలనీలలో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం లింగంపల్లి రైల్వే స్టేషన్ అండర్ బ్రిడ్జి వద్ద నూతనంగా నిర్మిస్తున్న బాక్స్ నాలా కల్వర్ట్ పనులను సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. పనుల విషయంలో రాజీ పడవద్దని, నాణ్యత ప్రమాణాలి పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డీఈ ఆనంద్, జిహెచ్ఎంసీ శానిటేషన్ ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వార్డ్ మెంబర్ శ్రీకళ, బసవయ్య, బస్వరాజ్, కుటుంబరావు, వెంకటేశ్వర్లు, యోగి, మహేందర్, సారయ్య, రాగూర్ విశాల్, తిరుపతయ్య, కొండల్, మహిళా నాయకురాళ్లు చంద్ర కళ, కుమారి, కళ్యాణి, లక్ష్మి, గౌసియా, ఫాతిమా, ప్రవళిక, శశికళ, జమ్మయ్య జిహెచ్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం

### ఇందిరమ్మ రాజ్యం అంటూనే గూండాగిరిని ప్రోత్సహిస్తున్నరు

### రేవంత్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తుంది

### పేదలకు అన్యాయం చేస్తే ప్రభుత్వం అంతు చూస్తాం

### భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త




భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూసి నిర్వాసితులను కలిసేందుకు వెళ్తున్న కాన్వాయ్ పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటంపై బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తే కాంగ్రెస్ కార్యకర్తలను ఉసి గొల్పుతున్నారన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వం అంతు చూస్తామని హెచ్చరించారు. మూసి నిర్వాసితుల పక్షాన భారాస నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాటాకు చప్పుళ్లకు భారాస భయపడదని అన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు. పేదలకు సాయం చేసేందుకు ప్రభుత్వాలు ఉంటాయని, కానీ రేవంత్ రెడ్డి పేదల పొట్టగొడుతున్నారన్నారు. కూడే కాదు గూడు కూడా లేకుండా చేసే కుట్రలు రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయ లను ఢిల్లీకి కప్పం కట్టేందుకు ప్లాన్ చేస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ సొమ్మును ఢిల్లీకి ధారాదత్తం చేసేందుకు పేదలను రోడ్డు పాలు చేసేలా నియంత పోకడను అవలం భిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చే కుట్రలను మానుకోకపోతే అంతు చూస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు ఓటు వేయలేదన్న అక్కసుతో వారిపై బుల్డోజర్లను దించుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్ ప్రజలు అంటే రేవంత్ రెడ్డికి కోపం ఎందుకని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కేటీఆర్ కాన్వాయ్ పై ఉసి గొల్పి దాడులు చేయిస్తున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. కేటీఆర్ ఎప్పుడూ పేదల పక్షమేనని స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. భారాస పేద ప్రజలకు అండగా నిలుస్తుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం




### ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

రాబోయే దసరా పండుగను పురస్కరించుకొని ఈరోజు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం ప్రారంభంలో వికారాబాద్ పట్టణ అభివృద్ధికి విశేష సేవలు అందించి, వికారాబాద్ పట్టణ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచి ఇటీవల స్వర్గస్తులైన చీకటి మర్ల విశ్వనాథం ఆత్మకు శాంతి చేకూరాలని కౌన్సిల్ సభ్యులు 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు, అక్కడ చేపట్టే పనులకు సంబంధించిన ఎజెండాను చైర్ పర్సన్ కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఆలంపల్లిలో రావణ దహనం ఇతర ఏర్పాట్లు.. గంగారం, కొత్తగడి, అనంతగిరిపల్లి, మద్గుల్ చిట్టెంపల్లి, గుడిపల్లి, దన్నారం, వెంకటాపూర్ తాండ, ఎన్నేపల్లి, రాజీవ్ గృహకల్ప, శివరాం నగర్ మొదలైన కాలనీలలో దసరా ఉత్సవాల ఏర్పాట్లకు కావాల్సిన విధుల ఎజెండాను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని చైర్ పర్సన్ వెల్లడించారు. కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా జరగడానికి సహకరించి, ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులకు చైర్ పర్సన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ లో డిఈ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన డిఈ ప్రశాంత్ గారిని శాలువా, పూలమాలతో సన్మానించిన చైర్ పర్సన్ గారు.. అభినందన వీడ్కోలు తెలిపారు. అలాగే కొత్తగా వచ్చిన డిఈ రాకేష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కౌన్సిలర్లు సురేష్, రామస్వామి, కిరణ్ పటేల్, జైదుపల్లి మురళి, కొండేటి కృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, రాములు, మహిళా కౌన్సిలర్లు శ్రీదేవి, మొముల స్వాతి, సునీత గౌడ్, ప్రభావతి, దేవి, ఫైమీద బేగం, నస్రీన్, రాజ్యలక్ష్మి, ప్రవళిక, నాయకులు మాలే లక్ష్మణ్ గుప్తా, షరీఫ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల కబ్జాలపై హైడ్రాకు ఫిర్యాదు






శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ స.నెం. 100,101 ప్రభుత్వ భూమి, స.నెం. 44 మక్తా మహబూబ్ పేట్ ప్రభుత్వ భూముల కబ్జాలపై 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి 'హైడ్రా' కమీషనర్ కార్యాలయం, బుద్ధ భవన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి బాస్కర్ రెడ్డి తెలిపారు.

## రాడార్ స్టేషన్ నిర్మాణం పట్ల కొన్ని సంఘాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను మానుకోవాలి





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజలను తప్పుదోవ పట్టించడానికి చెట్లు కొట్టి వేయడం లేదని ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు జరగవని చేస్తున్న ప్రచారాన్ని మానుకోవాలని సేవ్ దామగుండం జేఏసీ నాయకులు ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా సేవ్ దామగుండం జేఏసీ నాయకులు వై గీత, పి రామకృష్ణ , శ్రీనివాస్ నాయక్, మల్లేష్ , నర్సింలు మాట్లాడుతూ రాడర్ స్టేషన్ నిర్మాణం కోసం మూడు నుండి నాలుగు ఎకరాల భూమి మాత్రమే పోతది అన్నడం అవాస్తవం హైకోర్టుకు స్వయంగా నేవీ అధికారులు 1400 ఎకరాలలో ఆంటీనా పార్కు నిర్మాణం చేస్తామని,1090 ఎకరాలలో భవనాలు సముదాయాలు ఏర్పాటు చేస్తామని, 100 ఎకరాలను రేడియేషన్ నుండి అక్కడి అధికారుల సముదాయాల నివసించు వారిని కాపాడుట కోసం రేడియేషన్ హజార్డ్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. రిజర్వ్ ఫారెస్ట్ లో అసలు చెట్లే లేవని 0.4 మాత్రమే అడవి ఉంది అని ఫారెస్ట్ అధికారులు తప్పుడు రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఇవేమీ గమనించకుండా కొన్ని సంఘాల నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు వాస్తవాలను తెలుసుకొని సహజ సిద్ధమైన అనేక ఔషధ గుణాలు కలిగినటువంటి అడవిని విధ్వంసానికి గురికాకుండా కాపాడాలని కోరారు మేము రాడారు స్టేషన్ కు వ్యతిరేకం కాదు ఈ స్టేషన్ ను అడవులు లేనటువంటి ఎడారి ప్రాంతంలో వేరేచోట నిర్మాణం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్, సతీష్, శ్రీకాంత్, రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ అసోసియేషన్ కోశాధికారిగా ముత్యపు సుదర్శన్ గుప్తా

నీలగిరివార్త ఎల్లారెడ్డి:



30వ తారీకు సోమవారం రోజున కామారెడ్డి పట్టణంలో జరిగిన కామారెడ్డి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ఎన్నికలలో కోశాధికారిగా ఎల్లారెడ్డి వాస్తవ్యులు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్తను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పప్పుల రాజేంద్ర ప్రసాద్ మరియు ప్రధాన కార్యదర్శిగా సంతోష్ కుమార్ ఎన్నిక కావడం జరిగింది.

## అంగన్వాడి సెంటర్‌లో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ అంగన్వాడి స్కూల్లో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు అన్ని అంగన్వాడి సెంటర్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించాలని సూపర్వైజర్ అంజమ్మ తెలిపారు తెలంగాణలో ప్రముఖ ఆడవాళ్ళ పండుగ అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు అని పూలనే పూజించుకునే సంప్రదాయం తెలంగాణలో ఉందని తెలిపారు మార్కండేయ నగర్ లో పిల్లలు తల్లులు అంగన్వాడీ టీచర్ కే జ్యోతి ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి హైస్కూల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

### స్వచ్ఛభారత్ చేయడమే మా లక్ష్యం కరస్పాండెంట్ మల్లు రవీందర్ రెడ్డి





నీలగిరి వార్త /అక్టోబర్ 1/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల చాలా ఆనందంగా ఉందని ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ మల్లు రవీందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మంగళవారం రెడ్డి కాలనీలో పాఠశాల ప్రాంగణమందు, కాలనీలోని పలు వీధులలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. మా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం పట్ల విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయడమే తమ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మల్లు శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం జె రవీందర్ రెడ్డి రమేష్ గడగోజు సాగర్ వహీదా రాపోలు శ్రీనివాస్ వెంకట్ రెడ్డి ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలి

### మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నీలగిరి వార్త /అక్టోబర్ 1/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రల్లో వైద్యం కోసం వచ్చే పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యం గురించి హాస్పటల్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టుపక్కల జనాభా రోజురోజుకు పెరుగుతూ వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నటువంటి పరిస్థితులలో ఆసుపత్రిలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా నర్సుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా పోస్టులు వెంటనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సాయి సిద్దార్థ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



నీలగిరి వార్త , కొండమల్లెపల్లి: అక్టోబర్ 01:

కొండమల్లేపల్లి మండల పరిధిలోని సాయి సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధించే పెద్ద పండుగని, తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి, నాగరికత, సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకునే పూల పండుగే బతుకమ్మని అన్నారు. ప్రపంచ దేశాల్లో ఉండే తెలుగు వారందరూ జరుపుకునే పూల పండుగే బతుకమ్మని, ప్రపంచ దేశాల్లో ఉండే తెలుగు వారందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. పూలు బాగా వికసించే కాలంలో, జలవనురులు సమృద్ధిగా పొంగే వర్షాకాలం చివరలో, శీతాకాలం ప్రారంభంలో ఈ బతుకమ్మ పండుగ వచ్చి భూమితో, జలంతో మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోపడుతుందని, రకరకాల పువ్వులు గానుగ పూలు, తంగేడు పూలు, బంతి, చామంతి పూలు, జిల్లేడు పూలు, గడ్డి పూలు కలిపి బ్రతకమ్మను పేర్చి, శిఖరం లేదా సిగ మీద గుమ్మడి పువ్వు ను వుంచి పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. ఈ పూల పండుగ ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలుపెట్టి సద్దుల బతుకమ్మతో ముగిసిపోతుందని తెలిపారు. తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైనదని, ఉద్యమ సందర్భాలలో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బతుకమ్మ పండుగ ఖండాంతరాలు దాటి ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయిందని అన్నారు. తదుపరి పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను పెట్టి, బతుకమ్మ పాటలు పాడి, కోలాటాలు ఆడి, నృత్యాలు చేసి బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో సాయి సిద్ధార్థ పాఠశాల డైరెక్టర్ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఆమనగంటి రాజశేఖర్ రావు ఉపాధ్యాయులు రాజు, దుర్గా శంకర్ ప్రసాద్, రమేష్, ప్రసాద్, రాణి మేడం, రేఖ, శశిరేఖ, లక్ష్మి, తదితరులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఉపాధి హామీ లేబర్ బడ్జెట్ గ్రామసభ




### నేడే కలకోవ గ్రామసభను జయప్రదంచేయండి

### గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో గ్రామ పంచాయతీకార్యాలయంనందు మహాత్మాగాంధీజయంతి సందర్భంగా ఉపాధిహామీపథకం లేబర్ బడ్జెట్ గ్రామపంచాయతీ జిపిడిపీ ఆమోదం గురించి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు తెలిపారు,ఈకార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గ్రామస్థాయి అధికారులు, రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు ఉపాధిహామీసిబ్బంది, ఉపాధి హామీకూలీలు, ఉపాధి హామీమేట్స్, అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామసభను విజయవంతం చేయాలని ఓ ప్రకటనలు కోరారు.

## డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

### ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడ్డమే తన వ్యక్తిత్వం

### డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు.

నీలగిరి వార్త హుజూర్ నగర్

సమాజ సేవలో ఆర్థిక సహాయం అందజేయడంలో తమకు తామే సాటి అని డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 14వ,వార్డులో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ అకస్మాత్తుగా మోదాల శమ్మమ్మ చనిపోవడం జరిగింది. ఈ సమయంలో మేమున్నామంటూ డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబూరావు మనవడు మోదాల నవీన్ కుటుంబానికి ధైర్యం చెప్పి తమ వంతు సహాయంగా రైస్ బ్యాగ్ అందజేయడం జరిగింది. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ట్రస్ట్ తరఫున ఆర్థిక సహాయం అందిస్తూ,అత్యవసర సమయంలో ఎవరికైనా రక్తం అవసరముందని తెలిసిందే తడవుగా డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరఫున అందిస్తూ రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ మంచితనానికి మారుపేరుగా నిలుస్తూ ప్రజల మన్నలను,



ఆదరాభిమానాలు ను పొందుతుంది డి ఎస్ ఆర్ ట్రస్ట్.

ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలకు అంబేద్కర్,మదర్ తెరిస్సాలు ఆదర్శమని అన్నారు. భవిష్యత్తులో కూడా తమ ట్రస్ట్ తరఫున సేవ కార్యక్రమాలు తప్పకుండా నిర్వహిస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడ్డమే తన వ్యక్తిత్వం అని,పుట్టినప్పుడు ఏమి తీసుకురాము,పోయేటప్పుడు మంచి పేరు తప్ప ఏమి తీసుకుపోము అని బాబురావు అన్నారు. ఈ కార్యక్రమాల్లో, నెమ్మోజు చంటి,గొర్రె వీరబాబు,తుపాకుల శ్రీను, అలవాల నరేష్,గోవిందు,కొండలు, రాళ్ళబండి మంగమ్మ,పెద్దారపు సాయమ్మ, మోదాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన విద్యార్థులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ భరోసా





నీలగిరి వార్త/ అక్టోబర్ 1/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మంగళవారం ఉదయం మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామం నందు బ్రేక్ ఫెయిల్ అయ్యి అదుపు తప్పిన సిటీ సెంట్రల్ స్కూల్ బస్‌లో గాయపడిన విద్యార్థులను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. వెంటనే ఆసుపత్రికి చేరుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థులకు వెంటనే వైద్యం అందించాలని హాస్పిటల్ సూపరిండెంట్ మరియు వైద్యులకు సూచించారు . గాయపడిన విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులతో మాట్లాడి నేను తోడుగా ఉన్నాను అని వారికి ధైర్యం ఇచ్చారు. అనంతరం స్కూల్ యాజమాన్యానికి ఫోన్ చేసి విద్యార్థులు గాయపడి ఇంత సమయం అవుతున్నా ఇంతవరకు మీరు ఎందుకు రాలేదు అని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు . చిన్న పిల్లల స్కూల్ బస్ ఫిట్నెస్ సరిగా లేకుండా ఎలా నడుపుతున్నారు అని వారిపై మండిపడ్డారు . అనంతరం విద్యార్థులకు అందరికీ దగ్గరుండి ఎక్స్ రే తీయించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు మాకు పరిస్థితులను తెలియజేయాలని డాక్టర్స్‌కి ఆదేశించారు ..ఏదైనా అత్యవసరం అయితే ప్రైవేటు ఆసుపత్రికి తరలించమని ఆదేశించారు . వారితోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భాధ్యత వారి కుమారులదే

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భాధ్యత వారి కుమారుల దేనని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా మహిళ, శిశు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భాధ్యతను వారి కుమారులు చేపట్టాలని అన్నారు. ప్రతి వారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువగా తమ కుమారులు తమను పట్టించుకోకుండా వదిలి వేసారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తున్నారని అన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా తాము వృద్ధులకు న్యాయం చేయగలమని అన్నారు. కాని గ్రామాలలో పెద్దమనుషుల ద్వారా ఇటువంటి సమస్యలు పరిష్కారం చేయవలసిన అవసరం వుందని అన్నారు. చట్టపరమైన చర్యల ద్వారా కుటుంబ సంబంధాలు దెబ్బతింటాయని ఆయన అన్నారు. పోలీసు స్టేషనులో తమకు న్యాయం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీలత మాట్లాడుతూ వృద్ధులైన తల్లిదండ్రులు తమ ఆస్తిని పిల్లల పేరున వ్రాయ వద్దని తెలిపారు పిల్లలందరిని సమానంగా చూడాలని, కొడుకు, కూతురు మద్య ఎటువంటి వ్యత్యాసం లేకుండా తల్లిదండ్రులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వయో వృద్ధులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యువొ నర్సింహరావు, సూర్యాపేట డిఎస్పి రవి, డిఎంహెచ్ వొ డాక్టర్ కోట చలం, ఆర్డివొ వేణుమాధవ్, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుండి వచ్చిన వయో వృద్ధుల సంక్షేమ సంఘాల నాయకులు, వృద్ధాశ్రమాల నిర్వాహకులు పాల్గొన్నారు.




## హైడ్రా పేరుతో పేదల ఇళ్లను తొలగిస్తే ఊరుకోం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

హైడ్రా పేరుతో సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు పక్కన ఉన్న ఇందిరా నగర్ పేదల ఇండ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోమని పేదలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 30 వ వార్డు ఇందిరా నగర్ లో పేదలను కలిసి వారికి సంఘీభావం ప్రకటించి ఆయన మాట్లాడుతూ హైడ్రా పేరుతో సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు పక్కన ఉన్న పేదల ఇండ్ల వద్ద అధికారులు మార్కింగ్ చెయ్యడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత 60, 70సంవత్సరాల క్రితం కొనుగోలు చేసుకుని ఇండ్లకు కరెంటు, నీళ్లు, డోర్ నెంబర్లు తీసుకొని జీవిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజల జోలికి రావడం కరెక్ట్ కాదన్నారు. బాధితులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లను కూల్చి వేస్తామని చెప్పడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. తక్షమే అధికారులు పెట్టిన మార్కింగ్ లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమేఈ చర్యలను ఉపసంహరించుకోవాలని



లేనియెడల పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులువీరబోయిన రవి, చిన్నపంగానరసయ్య, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం పట్టణ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, షేక్ జహంగీర్, కోడి ఎల్లయ్య, ఉప్పుల రమేష్, కూసు బాలరాజ్ స్థానికులుపద్మ, కవిత, శివరాత్రిప్రమీల, సూరారపు పద్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 01:

మండల పరిధిలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధించే పెద్ద పండుగని, తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి, నాగరికత, సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకునే పూల పండుగే బతుకమ్మని, ప్రపంచ దేశాల్లో ఉండే తెలుగు వారందరూ జరుపుకునే పూల పండుగే బతుకమ్మని, ప్రపంచ దేశాల్లో ఉండే తెలుగు వారందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. పూలు బాగా వికసించే కాలంలో, జలవనురులు సమృద్ధిగా పొంగే వర్షాకాలం చివరలో, శీతాకాలం ప్రారంభంలో ఈ బతుకమ్మ పండుగ వచ్చి భూమితో, జలంతో మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోపడుతుందని, రకరకాల పువ్వులు గానుగ పూలు, తంగేడు పూలు, బంతి, చామంతి పూలు, జిల్లేడు పూలు, గడ్డి పూలు కలిపి బ్రతకమ్మను పేర్చి, శిఖరం లేదా సిగ మీద గుమ్మడి పువ్వు ను వుంచి పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. ఈ పూల పండుగ ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలుపెట్టి సద్దుల బతుకమ్మతో



ముగిసిపోతుందని తెలిపారు. తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారని తెలిపారు. తదుపరి పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను పెట్టి, బతుకమ్మ పాటలు పాడి, కోలాటాలు ఆడి, నృత్యాలు చేసి బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామేశ్వరి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కార్పెంటర్స్ యూనియన్ ప్రమాణస్వీకారం



నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో మంగళవారం హుజూర్ నగర్ మండల కార్పెంటర్స్ యూనియన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గౌరవ అధ్యక్షుడు చేపూరి నరసింహాచారి, రాగి శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగినది.

యూనియన్ అధ్యక్షుడుగా గోదురు బ్రహ్మాచారి,వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దూజు సూర్యనారాయణా చారి,ప్రధాన కార్యదర్శిగా దేశోజు ఉపేంద్రా చారి, కోశాధికారిగా రాగి రాజశేఖర్ ను శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులు, నూతన సంఘం నేతలు మాట్లాడుతూ కార్పెంటర్ సమస్యల కోసం పోరాడుతామని,తమ హక్కులు పోరాటం ద్వారా సాధించుకుంటామని,ఐక్యంగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీపాది రంగయ్య చారి ,చామర్తి నాగాచారి, రుద్రోజ్ శ్రీనివాసాచారి,బంగారు బ్రహ్మాచారి, శ్రీనివాసాచారి, చింతూజు శివ,చికాకుల అనిల్,దుర్గా చారి,షేక్ అలీ, శ్రీపాది నరసింహాచారి,సారోజు శ్రవణ్,పాలోజు వీరాచారి ,లక్ష్మాచారి ,బ్రహ్మాచారి, నారాయణాచారి, వెంకటాచారి, నాగేంద్రా చారి, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మతో చిన్నారి

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలోని ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశా లలో జరిగిన బతుకమ్మ సంబరాలలో చిన్నారి తీరొక్క పువ్వులతో ముస్తాబై బతుకమ్మను తీసుకువచ్చి పాటలతో ఆడారు. ఈ సం దర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రవణ్ కుమార్ ఉపాధ్యాయులు వైద్యుల కృష్ణమూర్తి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చిన్నారులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ఏఈవోలు



నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 01:

వ్యవసాయ శాఖ చేపటిన డిజిటల్ క్రాప్ సర్వే కి వ్యతిరేకం మంగవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో మండల ఏఈఓలు నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఇతర రాష్ట్రాల లో డిజిటల్ క్రాప్ సర్వే చేస్తున్న విధంగా మన రాష్ట్రం లో కూడా ప్రైవేటు ఏజెన్సీ వాళ్ళతో అమలు చేయించాలి వీరికి మండల వ్యవసాయ శాఖ అధికారులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ పి.మల్లేష్ ఏఈఓలు నాంపల్లి సాయికుమార్ మల్లం గణేష్ నాయక్ మహమ్మద్ ముజాహిద్ నాయక్, నవీన్ పావని జగన్ అనుష తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నదాన కార్యక్రమం జయప్రదం చేయాలి



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

అక్టోబర్ 2 వ తేది బుధవారం నాడు మహాత్మా గాంధీ జయంతి మరియు మహాలయ అమావాస్య (పితృ పక్ష అమావాస్య) సందర్భంగా స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నందు నిర్వహిస్తున్న అమావాస్య అన్నదానం కార్యక్రమం జయప్రదం చేయాలని నిర్వాహకులు గోపవరపు రాజు, గుండా వెంకన్న లు అన్నారు. మంగళవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి నెల వచ్చే అమావాస్య కంటె మహాలయ అమావాస్య కు ప్రత్యేకత వుందని, కుటుంబంలో స్వర్గస్తులైన పెద్దల ఆత్మశాంతి కోసం మహాలయ అమావాస్య రోజున అన్నదానం చేయడం సంప్రదాయంగా వస్తుందని అన్నారు. మహాలయ అమావాస్య అన్నదాన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుండి శంకర్ విలాస్ సెంటర్ నందు అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 2 వ తేదిన బుధవారం నాడు మధ్యాహ్నం 1గంటకు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నందు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నాతి సవీందర్, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మికాంత్ రెడ్డి, బొల్లం సురేష్, కొండ శ్రీనివాస రావు ( రూప ఇన్స్టిట్యూట్) తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందుకున్న కిరణ్

**టూ వీలర్ మెకానిక్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా టూ వీలర్ మెకానిక్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పడిహార్ కిరణ్ కి నేషనల్ వాలంటరీ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా మంగళవారం రోజు కామారెడ్డి ఏరియా హిస్పిటల్ లో బెస్ట్ బ్లడ్ డోనర్ 2024 అవార్డ్ రావడం చాలా ఆనందం కలిగింది, గవర్నమెంట్ తరవున అవార్డ్ రావడం మాకు ఇంక గర్వకారణం, ఈ అవార్డ్ ఊరికే రాలేదు మంచి మానవత్వంతో 56 సార్లు రక్తదానం చేయడం ద్వారా వచ్చింది. మీరు కామారెడ్డి కే కాదు యావత్ తెలంగాణ %ు% ఏపి మెకానిక్స్ కి ఆదర్శం కిరనన్న నీకు ఆ భగవంతుడు నిండు నూరేళ్లు కాదు ఇంకా ఎక్కువే ఇచ్చి ఇంకా కొన్ని ప్రాణాలు ( రక్తదానం చేసి ) కాపాడాలని కోరుకుంటూ నీకు కామారెడ్డి నే కాదు యావత్ తెలంగాణ %ు% ఏపి మెకానిక్స్ తరపున అభినందనలు మరియు నీకు నీ సేవకు ధన్యవాదాలు అని తెలిపిన అసోసియేషన్ సభ్యులు.

## లయోలా హై స్కూల్‌లో బతకమ్మ సంబరాలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని లయోలా హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాలలో విద్యార్థులు, ఉపాధ్యాయురాలు ఆటల పాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బి. చారి, పాఠశాల డైరెక్టర్ ఫహీం, ఉపాధ్యాయులు రాంగోపాల్. నీరజ విద్యార్థిని శ్రీమహీ మాట్లాడారు. లయోలా హై స్కూల్ పాఠశాలలో ప్రతి సంవత్సరం జరుపుకునే బతుకమ్మ సంబరాలను ఈ సంవత్సరం కూడా మా పాఠశాలలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఇష్టమైన పండుగ అంటే బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణలో మహిళలు అన్ని పండగల కంటే ఎక్కువగా ఇష్టపడే పండుగ అంటే బతకమ్మ పండగ అన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ సందర్భంగా అందరికీ బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు . ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమ ముగింపు సంబరాలు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మరకలు గ్రామం నందు ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్, కామారెడ్డి నందు "స్వచ్ఛత హై సేవ ముగింపు కార్యక్రమ సంబరాలు" లో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి ఆధ్వర్యంలో పెన్నులు, క్యాపులు, గ్లోవ్స్, డైరీ లు ఇవ్వటం జరిగింది . ఈ స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ నినాదం "నేను కాదు మీరు" కాబట్టి ఎన్ ఎస్ ఎస్. విద్యార్థినులు సమాజ సేవ లో భాగంగా మర్కల్ గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ నిర్మూలన గురించి అవగాహన సదస్సులను, ర్యాలీ నీ నిర్వహించారు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవ ముగింపు కార్యక్రమం లో భాగముగా వైస్ ప్రిన్సిపాల్ ఆర్. ఉదయిని,డాక్టర్ శ్రావణి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి చంద్రకళ , సభ్యురాళ్ళు నేహా , అష్ష , నవనీత, ఝాన్సీ ,అధ్యాపక బృందం ,విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో అన్నదానం

**అన్నదాతలుగా ఎర్రం నారాయణ లక్ష్మి, పైడి చంద్రశేఖర్ పద్మ దంపతులు..**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ పరంజ్యోతి భగవతి భగవానుల ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నేటి కార్యక్రమానికి అన్నదాతలుగా కుప్రియాల్,ముత్యంపేట్ గ్రామాలకు చెందిన ఎర్రం నారాయణ లక్ష్మి, పైడి చంద్రశేఖర్ పద్మ దంపతులు ముందుకు రావడం జరిగిందని వారికి కల్కి మానవ సేవా సమితి తరపున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ అన్నదాన కార్యక్రమానికి 350 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగిందన్నారు. అన్నదానం చేయాలనుకున్న వారు మరిన్ని వివరాల కోసం ఎర్రం చంద్రశేఖర్ ను 98496 01438 ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, శ్రీనివాస్,ఎర్రం విజయ్ కుమార్, ఆలయ సేవకులు పాల్గొనడం జరిగింది.

## రక్తదానం చేయండి ప్రాణదాతలకండి: కిషన్ మండల విద్యాధికారి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి లో జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా 23 సార్లు రక్తదానం చేసి ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచిన రూరల్ మండలం విద్యాధికారి లోకిని కిషన్ని మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి క్ష్మీనారాయణ మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాధికారి కిషన్ మాట్లాడుతూ "మనిషి జీవన ప్రక్రియలో ప్రధాన రవాణా సాధనం రక్తమని శరీరాన్ని సమతూకంలో ఉంచాలంటే రక్తం ప్రాధాన్యత ఎంతో ఉంటుందని శరీరంలోని రక్త పరిమాణం తగ్గితే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుందని రక్తం ఎర్ర తెల్ల రక్త కణాలు ప్లాస్మా కలిగి ఉన్న మిశ్రమ ద్రావణం అని శస్త్రచికిత్సలు ప్రమాదాలు ఇతరత్రా సమయాల్లో మనిషికి రక్తం చాలా అవసరం అవుతుందని అత్యవసర సమయాల్లో రక్తం అందించి బాధితులను ఆదుకునే వారే ప్రాణదాతలని అత్యవసర పరిస్థితిలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, ప్రస్తుతం సేకరిస్తున్న రక్తం ఆపదలో ఉన్న వారికి సరిపోడం లేదని రక్తదాన ఆవశ్యకత తెలుసుకొని మేమున్నామంటూ కొంతమంది ముందుకొచ్చి రక్తదానం చేస్తున్నారని, ఒకరి రక్తం మరొకరికి ఆయుష్షను కాపాడుతుందని రక్తంతో విలువైనదని యువత స్ఫూర్తితో ముందుకు వచ్చి రక్తదానం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అలాగే రక్తదానం చేయడం ద్వారా కొత్త రక్తం ఉత్పత్తాయి ఆరోగ్యంగా ఉండేందుకు దూదపడుతుందని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం బాధ్యతగా చేస్తుంటానని ఆపదలో ఉన్నవారికి ఇలా ఉపయోగపడటం చాలా సంతోషంగా ఉందని ఎప్పుడైనా ఎవరికైనా ఏ సమయంలో అవసరమైన రక్తం ఇచ్చేందుకు నేను సిద్ధమని " పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మి నారాయణ లాకియా ఉపాధ్యాయులు దూస సంతోష్ రవి శ్రీదరాచారి మధుకర్ రెడ్డి ఆనందం నీరజ పాల్గొన్నారు.

## గాంధీజి ఆశయాల సాధన కోసం బీజేపీ ముందుకు వెళ్తుంది

- ఆ మహనీయుని జయంతి సందర్భంగా సేవా పక్షోత్సవం
- కేంద్ర మంత్రి వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అందులో భాగంగా కామారెడ్డి కొత్త బస్ స్టాండు ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ గాంధీజి ఆశయాల సాధన కోసం బీజేపీ ముందుకు వెళ్తుందని అందులో భాగంగా ఆయన కలలు కన్న భారత్ కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ఆ మహనీయుని జయంతి సందర్భంగా సేవా పక్షోత్సవం పేరిట సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. స్వచ్ఛ భారత్ ఉద్దేశం నాయకులు రోడ్లు ఊడ్చడం మాత్రమే కాదు ప్రజలకు అవగాహన కల్పించడం అని, ప్రజలు కూడా ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన చెత్త బట్టల్లో చెత్త వేస్తే ఎవరికి ఇబ్బంది కలగదని అన్నారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పి సిహెచ్. సింధు శర్మా ఐ.పి.ఎస్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పి. సిహెచ్.సింధు శర్మా ఐ.పి.ఎస్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

## వృద్ధులు ఆరోగ్యవంతంగా ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి




**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వృద్ధులు ఆరోగ్యవంతంగా ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని వయో వృద్ధుల ఫోరం భవనంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వృద్ధులు ఆరోగ్యవంతంగా ఉండాలని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వారం రోజుల పాటు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాలను నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. తల్లి దండ్రులను సరిగా చూడని వారికి చట్టం అండగా నిలుస్తుందని తెలిపారు. తల్లిదండ్రులను పోషించనీ వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వృద్ధులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. యోగ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రతీ రోజూ నడక, వ్యాయామం చేయాలని తద్వారా ఆరోగ్య వంతంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, వృద్ధులు తమ మనుమలు, మనుమరాళ్ళతో కాలక్షేపం చేయాలని సూచించారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి బాబయ్య మాట్లాడుతూ, వయోవృద్ధులను చిన్న పిల్లల్లా చీసుకోవాలనీ, ఆప్యాయంగా పలకరించాలని అన్నారు. వృద్ధులను గౌరవించిక్షోవాలనై అన్నారు. నిరాదరణకు గురి అయిన వృద్ధులకు చట్టం అండగా నిలుస్తుంది తెలిపారు. యోగ, వాకింగ్, క్యారం వంటి పోటీలను ఈ సందర్భంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం పలువురు వృద్ధులను శాలువాలతో సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ మెమొంటోలు అందజేశారు. వృద్ధుల సంక్షేమ ఫోరం ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామారెడ్డి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కైలాస్ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్:-
కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు గుప్త జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ ,రైల్వే బోర్డ్ మెంబర్ ముస్తాల రమేష్ గుప్తా, వాలపిశెట్టి భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొనడం జరిగింది.

## 1255 రోజులుగా పేదలకు అన్నదానం

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1255 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున శివపురం రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా చందుర్తి వాస్తవ్యులు చిరంజీవి తేజస్విని సాఫ్ట్వేర్ ఉద్యోగం రావడంతో తొలివేతనం నుండి పేదల అన్నదానానికి విరాళం అందించారు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామడుగు శిరీష సాయిచంద్ర రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ పొలాస రాజేందర్ ప్రతాప నటరాజు సగ్గు రాహుల్ నక్క వేణు తదితరులు పాల్గొన్నారు.

## వంద కొట్టు మేకను పట్టు.. దసరా బంపర్ డ్రా ప్రచారం

**ప్రజల్లో ఆసక్తి రేపుతున్న మేకపోతు డ్రా**




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ సిరిసిల్ల ప్రజలకు దసరా బంపర్ ఆఫర్ మొదటి బహుమతి మేకపోతు 2వ బహుమతి 2 కాటన్ (24) బీర్లు 3వ బహుమతి 100 ఫైపర్ ఫుల్ బాటిల్ 4వ బహుమతి రైస్ కుక్కర్ 5వ బహుమతి 25 కేజీల రైస్ బ్యాగ్ 6వ బహుమతి అందమైన పట్టు చీర 7వ బహుమతి 10 గ్రాముల సిల్వర్ కాయిన్ 8వ బహుమతి 5 కిలోల చికెన్ 9వ బహుమతి 2 నాటు కోళ్లు 10వ బహుమతి సిగ్నేచర్ ఫుల్ బాటల్ 11వ బహు మతి 516/- నగదు బహుమతి దసర బంపర్ ఆఫర్ డ్రా విజేతలను ప్రకటించే తేదీ 10-10-2024 మధ్యాహ్నం 12 గంటలకు వేములవాడలో అని నిర్వాహకులు తెలిపారు.

## ప్రమాదంలో ఉన్నవారిని రక్షించిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు ఠాకూర్



నీలగిరి వార్త
గోపాల్పేట్ ప్రధానదారిపై రాంప్రతాప్ థియేటర్ ముందు బైక్ యాక్సిడెంట్ జరిగింది . వెంటనే గమనించిన నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు ఠాకూర్ వెంటనే దెబ్బలు తగిలిన వాళ్ళని హాస్పిటల్ తరలించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో హిమాం ,మన్నె వెంకట్ షకీల్ మ్యాదరి ప్రవీణ్ లక్ష్మణ్ రావు ఠాకూర్ తో పాటు హాస్పిటల్ కి వెళ్లి సపరిచర్యలు చేపట్టడం జరిగింది.

## మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో మాత్మగాంధీ జయంతి వేడుకలు నిర్వహణ

**గ్రామసభలు నిర్వహణ ఉపాధి హామీపనులగుర్తింపు**

**ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్**




మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01

మునగాల మండల ప్రజాపరిషత్ కార్యాలయంనందు ఎంపిడిఓ ఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు అన్ని గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది, కావున మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామపెద్దలు యువకులు గ్రూపు మహిళలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొనగలరు అన్నిగ్రామాలలో ఉదయం తొమ్మిది నుండి 10 గంటలకు వరకు శ్రమదానం లో పాల్గొనాల్సిందిగా కోరనైనది మరియు ఉపాధిహామీ పథకం పనులగుర్తింపు కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో చేపట్టాలని పనులు చేయటం కొరకు గాను అందరూ పంచాయతీకార్యదర్శులకు,మరియు టెక్నికల్ అసిస్టెంట్ లకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు సమావేశాన్ని నిర్వహించారు, ఈకార్యక్రమంలో,తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు,డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, వెటర్నరీ డాక్టర్ మమత,ఏపీఓ శైలజ,ఈ.సీ.కళ్యాణ్, ఏపిఎం నగేష్, అన్నీ గ్రామాలప్రత్యేక అధికారులు,ఎంపీడీవోకార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మ సంబరాలలో పాఠశాల విద్యార్థినిలు**





దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ అని దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ముందస్తు చిన్నారులతో ముస్తాబు చేసిన అందమైన బతుకమ్మలను పేర్చి బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ బతుకమ్మ ప్రాధాన్యతను ప్రాముఖ్యతను విద్యార్థినులకు తెలియజేస్తూ రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను తీసుకు పాఠశాలలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ పి ఆర్ సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



దేవరకొండ నీలగిరి వార్త

పువ్వులను పూజిస్తూ దసరాకు ముందు ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజులు పాటు తెలంగాణ వ్యాప్తంగా ఊరువాడ పల్లెలలో సద్దల బతుకమ్మ వరకు ప్రతినిత్యం సాయంకాల సమయంలో బతుకమ్మలు ఆడి సంబరాలు నిర్వహిస్తారని సెమీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వర్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏ .అరుణ అన్నారు. మంగళవారం పాఠశాలలో ముందస్తు సద్దల బతుకమ్మ సంబరాలను అంబరాన్ని అంటే విధంగా నిర్వహించారు. చిన్నారులు బతుకమ్మలు తీసుకురాగా అందంగా ముస్తాబైన బాలికలు బతుకమ్మలను ఒకచోట చేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ప్రఖ్యాతిని పాటల రూపంలో ఆడి పాడారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏ అరుణ మాట్లాడుతూ ప్రతి పండుగకు ఒక అర్థం పరమార్థం ఉందని పువ్వులను పూజిస్తూ గొప్పగా జరుపుకునే తెలంగాణలో బతుకమ్మ అని తెలిపారు .ఈ కార్యక్రమంలో చంద్రయ్య, ఖనీస్ ఫాతిమా, శ్రీను, జోసెఫ్, బిభిత, శిల్ప, విజయలక్ష్మి, మహేశ్వరి, ఆర్షియాఖానం,సన,పాపయ్య,అనిత,నందిని, నాగయ్య, వెంకటయ్య, రుబియా బేగం, ఏడుకొండలు, షఫీ,అయేషా ఫాతిమా, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం గ్రామఅభివృద్ధికమిటీ సమావేశం హాజరైన మేడ్చల్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

**స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు పాఠశాల ఆవరణంలో శ్రమదానం**

**హాజరైన మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01

మునగాల: మండలపరిధిలోని గ్రామపంచాయతీ మాధవరం గ్రామంలో,విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశము అయి గ్రామంలోని సమస్యలని పర్యటించి వాటి పరిష్కార కోసం ఎలక్ట్రిసిటీ ఏ.ఈ. లైన్మెన్, మండలపరిషత్ అభివృద్ధిఅధికారి తోచర్చించి ప్రజలసమస్యలను గుర్తించడం జరిగింది,స్వచ్ఛత హి సేవాకార్యక్రమంలో శ్రమదానము నిర్వహించి పాఠశాల ఆవరణని శుభ్రపరచడంజరిగింది , పాఠశాల పిల్లల్లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించినారు గతంలో ప్రధానోపాధ్యాయులుగా ఉత్తమ సేవలుఅందించిన నవీన్ రెడ్డిని సన్మానించనైనది మాధవరం గ్రామస్తులైన మేడ్చల్ డిసిపి నంద్యాల కోటిరెడ్డి మరియు మునగాల మండలపరిషత్ అభివృద్ధిఅధికారి రమేష్ దీన్ దయాల్,కరెంటు (ఏ.ఈ.) వికాస్ లైన్మెన్ భగవాన్ నాయక్, మాధవరం గ్రామపంచాయతీ కార్యదర్శి అక్షిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, మరియు ఉపాధ్యాయులు,గ్రామప్రజలు పెద్దలు,యూత్ సభ్యులు, పాఠశాల పిల్లలు,అందరూపాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## దేవరకొండలో ఘనంగా వృద్ధుల దినోత్సవం



**వృద్ధులను గౌరవించుకోవడం మన సంస్కారం**

**రావిరాల వీరయ్య రామేశ్వరమ్మ లకు దంపతులకు ఘన సన్మానం**

**మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో దంపతులను సన్మానించి వేడుకలు**



దేవరకొండ నీలగిరి వార్త

వృద్ధులు సమాజానికి దిక్సూచి లాంటి వాళ్ళని ..వృద్ధులు లేని ప్రపంచమే లేదని వృద్ధులను గౌరవించుకుంటూ వారి సూచనలు అనుసరించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని.. ప్రభుత్వాలు సైతం సలహాలు స్వీకరిస్తున్నాయని దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమ అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి అన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి రావిరాల వీరయ్య రామేశ్వరమ్మ దంపతులను మంగళవారం వృద్ధాశ్రమంలో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధుల దినోత్సవం పండగలా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధులో దినోత్సవానికి బడ్జెట్ కేటాయించి అధికారికంగా నిర్వహించినట్లయితే వారిని గౌరవించినట్లు అవుతుందని ఆమె తెలిపారు. సమాజం వృద్ధాప్యంలో ఉన్న వ్యక్తులను చిన్న చూపు చూడడం తగదని వృద్ధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి మహిళా మండలి కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి హై స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



దేవరకొండ నీలగిరి వార్త



ప్రకృతిని ఆరాధిస్తూ పువ్వులను ప్రేమిస్తూ పూజించే పండగ బతుకమ్మ అని దేవరకొండ రవీంద్ర భారతి హై స్కూల్ కరస్పాండెంట్ లెంకల లక్ష్మి అన్నారు .మంగళవారం బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా పాఠశాలలో తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను పూజించి చిన్నారులతో బతకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరాకు ముందు పువ్వుల పండగను తొమ్మిది రోజులు ఆడి దసరా పండుగను నిర్వహించుకుంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు పువ్వులను సేకరించి వైభవంగా ఆడేది బతుకమ్మ అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం పండుగను గొప్పగా జరుపుకుంటారని కులమతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఒకే దగ్గర ఆడి పాడే పండగ బతుకమ్మ అని తెలిపారు చిన్నారులకు సైతం సంస్కృతి సాంప్రదాయాలతో పాటు పండుగల ప్రాముఖ్యతను తరగతి గదినుండే నేర్పించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. తరగతిగది లో బోధించే ప్రతి అక్షరం భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే గొప్ప పూల పండగ బతుకమ్మ అని తెలంగాణ రాష్ట్రం అధికార పండుగగా గుర్తింపు పొందినటువంటి పువ్వుల పండగ బతకమ్మ అని పాఠశాల కరస్పాండెంట్ శ్రవణ్ కుమార్ అన్నారు మంగళవారం ఎంగిలిపువ్వ బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో ముందస్తు బతకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు తీరక్క పువ్వులతో అందమైన బతుకమ్మలను తీసుకువచ్చారని అందంగా ముస్తాబైన చిన్నారులు సైతం బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలతో ఆటలు ఆడారని తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో తొమ్మిది రోజులపాటు పువ్వులను పూజిస్తూ జరుపుకునే గొప్ప పండుగని తెలిపారు .ఈ సందర్భంగా బతుకమ్మలు తీసుకొచ్చిన చిన్నారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్**

**పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్**





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01

మునగాల:తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతూ, ప్రకృతిని పువ్వులని దేవతలుగా కొలిచి ఆడి పాడి పూజించే బతుకమ్మ పండుగ ఉత్సవాల సాంప్రదాయాన్ని పాఠశాల విద్యార్థులకు తెలియచేయడంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక సాయిగాయత్రి విద్యాలయం నందు,ముందస్తు బతుకమ్మ సంబరాలు వేడుకల్ని పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు,ఈసందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్, హాజరయ్యారు,వారు పిల్లలకుబతుకమ్మ ప్రాముఖ్యత గురించి దాని విశిష్టత గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు,పాఠశాలసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులను కబేళాకు తరలిస్తున్న వాహనం పట్టివేత



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 01

మునగాల:మండలం బరాఖత్ గూడెంకు చెందిన షేక్ రియాజ్, షేక్ మహమ్మద్‌లు ఇద్దరూ కలిసి పశువుల వ్యాపారం నిర్వహిస్తుంటారు. కాగా కోదాడలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కొనుగోలు చేసిన 2 ఆవులు, 6 ఎద్దులను పండుగలు ఉన్నందున హైదరాబాద్ లోని చంద్రయనగుట్ట కబేళాకు తన యొక్క వాహనం నంబర్ టిఎస్ 29టిఎ 4895 గల వాహనం లో లోడ్ చేసుకుని మంగళవారం మధ్యాహ్నం తరలిస్తుండగా మునగాలలో యూటర్న్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపడుతుండగా అట్టి వాహనాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అట్టి పశువులకు త్రాగునీరు, గడ్డి, గాలి, వెలుతురు లేకుండా, ఎక్కువ పశువులను ఎక్కించి హింసకు గురి చేసి వాహనంలో పట్టా కప్పి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు డ్రైవర్, ఇద్దరు హెల్పరు మరియు యజమానులపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. పట్టుబడిన పశువులను సురక్షితంగా హైదరాబాద్ జియాగూడ గోశాలకు తరలించినట్లు తెలిపారు.

## లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో బతుకమ్మ సంబరాలు



దేవరకొండ నీలగిరి వార్త

చిన్నారులంతా బతుకమ్మలను పేర్చి అందంగా ముస్తాబై చిట్టి పొట్టి అడుగులతో ఆడుకునే గొప్ప పూల పండగ బతుకమ్మ అని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ చేరుపెల్లి రాజేష్ అన్నారు మంగళవారం పాఠశాలలో ముందస్తు ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలను అంబరాన్ని అంటే విధంగా నిర్వహించారు. చిన్నరులు బతుకమ్మలను పాఠశాలకు తీసుకువచ్చి ఆడి పాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలై పల్లెలు పట్టణాలు చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు ఆడి పాడే బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం చేరిపల్లి రమ్య ఉపాధ్యాయినీలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బచ్ ఫన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య**






దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని బచ్పన్ బచ్పన్ బచ్ ఫన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో మన తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక అయిన దసరా పండుగ వేడుకలను పాఠశాల ఆవరణలో ఎంతో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య మరియు ప్రిన్సిపాల్ బండారు నిశ్చల, తెలియజేశారు, 100 మంది విద్యార్థులు బతుకమ్మలను రకరకాల పువ్వులతో అందంగా పేర్చుకొని సాంప్రదాయ దుస్తులతో చక్కగా తయారై వచ్చి దసరా సంబరాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ ప్రజల ఆచారాల సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా తొమ్మిది రోజులు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమై సద్దల బతుకమ్మతో మహిళలు అందరూ తొమ్మిది నవరాత్రులు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకుంటారని తెలియజేశారు. , తదుపరి బతుకమ్మ పాటలతో విద్యార్థులందరూ బతు కమ్మలను ఆడి పాడి ఉల్లాసంగా గడిపినట్లు తెలిపారు బతుకమ్మను పాఠశాల ఆవరణలో స్విమ్మింగ్ పూల్ లో విడిచిపెట్టడం జరిగిం దని ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ జి జంగయ్య తెలిపారు.

# స్టార్ చిల్డ్రన్ హైస్కూల్, పాల్వంచలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో మంగళవారం నాడు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను తయారుచేసి ఆరాధించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జి.భాస్కరరావు మరియు ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అందరూ ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పూల పండుగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై స్వరూప రాణి, రమాదేవి, మహేశ్వరి, స్వాతి, గీత, లక్ష్మీ, శ్వేతమరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందజేసిన ప్రభుత్వ సాధారణ వైద్యశాల సూపరిండెంట్ ప్రొఫెసర్ రామ్ సింగ్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా 17 సంవత్సరాల నుండి వ్యక్తిగతంగా 74 సార్లు రక్తదానం తల సేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేస్తున్నందుకుగాను ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుకు ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని వైద్యశాల సూపరిండెంట్ ప్రొఫెసర్ రామ్ సింగ్, డాక్టర్ ఫరీద,మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బన్సీలాల్ లు సంయుక్తంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిరుపయోగంగా ఉన్న సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ యంత్రాన్ని వినియోగం లోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దీనివలన డెంగ్యూ వ్యాధితో బాధపడే పేద మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సహాయం అందుతుందని అన్నారు.రక్తదానానికి సహకరిస్తున్న రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈశ ఆసుపత్రికి ఎన్ఏబిహెచ్ ధృవపత్రం

- ఈశ ఆసుపత్రిలో పై అంశాలన్నీ సక్రమంగా అమలు చేస్తున్నందుకు తగిన గుర్తింపు
- ఈశ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ జగ్గరి వెంకట్ రెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ప్రజానీకానికి శుభాకాంక్షలు అని ఈశ ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ జగ్గరి వెంకట్ రెడ్డి అన్నారు. ఈశ ఆసుపత్రికి ఎన్ఏబిహెచ్ ( నేషనల్ అక్రిడియేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడ్స్ ) సర్టిఫికెట్ గుర్తింపు రావడం మరింత బాధ్యత పెంచిందని అన్నారు. ఎన్ఏబిహెచ్ అనేది ఆసుపత్రి అందించే వైద్య సదుపాయాలకు, వైద్య సేవలకు అతిపెద్ద గుర్తింపు అని యాజమాన్యం కొనియాడారు. ఈ గుర్తింపు ఈశ ఆసుపత్రికి రావడం అనేది చాలా సంతోషకరం యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఎందుకనగా ఇటువంటి అత్యున్నత గుర్తింపు అనేది ముఖ్యంగా పెద్దపెద్ద నగరాలలో ఉన్న ఆసుపత్రులలో మాత్రమే ఉంటాయని గుర్తు చేశారు. అలాంటిది వికారాబాద్ లాంటి పట్టణంలో ఉన్న ఈశ ఆసుపత్రికి రావడం అనేది చాలా గొప్ప విషయం యాజమాన్యం ప్రశంసించారు. ఈ ఎన్ఏబిహెచ్ అంటే ఇందులో ముఖ్యంగా ఉండే అంశాలు రోగి సంరక్షణ, మందుల నిర్వహణ, సమ్మతి ప్రక్రియ, క్లినికల్ ఫలితాలు, వైద్య రికార్డులు, సంక్రమణ నియంత్రణ అతి ముఖ్యమైనవన్నారు. ఎన్ఏబిహెచ్ స్టాండర్డ్స్ పాటించడం వలన ఆసుపత్రికి గుర్తింపు వచ్చిందన్నారు. కావున ఈ గుర్తింపులో ఆసుపత్రి సిబ్బందికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని యాజమాన్యం తెలిపింది. వికారాబాద్ ప్రాంత ప్రజలకు ఈ గుర్తింపులో వైద్య సదుపాయములు, వైద్య సేవలు మరింత మెరుగుపరిచి సేవలు అందిస్తామని ఈశా ఆసుపత్రి యాజమాన్యం హామీ ఇచ్చింది.

# ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు

**దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్**

**వేములవాడ అభివృద్ధికి పకడ్బందీ మాస్టర్ ప్లాన్ రూపకల్పనలి**

**మొదటి దశలో 70 కోట్ల నిధులతో ప్రధాన ఆలయ విస్తరణకు శ్రీకారం**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు మంగళవారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి చైర్మన్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ విస్తరణ అభివృద్ధి సుందరీకరణ మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు ఆలయాన్ని చారిత్రాత్మక సాంస్కృతిక ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు చేపట్టే పనులు వాటి స్థితిగతులు తదితరులు అంశాల పై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ కు వివరించారు వేములవాడ కు 35 కిమి పరిసరాలలో ఉన్న కొండగట్టు, నాంపల్లి గుట్ట, సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇతర ఆలయాలు కరీంనగర్ లోయర్ మ్యానేర్ డాం ఎలగందుల ఫోర్ట్ అనంత సాగర్ వాటర్ ఫాల్స్ రామడుగు కోట మొదలగు పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ వేములవాడ పట్టణానికి ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్నారు. దేవాలయం చుట్టుపక్కల అందుబాటులో ఉన్న 36 ఎకరాల భూమి వివరాలు అడిగి తెలుసుకుని ఆలయం సమీపంలో అందుబాటులో ఉన్న 36 ఎకరాల స్థలంలో వసతి గృహాలు దేవస్థానం కార్యాలయం పార్కింగ్ క్యూ కాంప్లెక్స్ సాంస్కృతిక జోన్ బతుకమ్మ పండుగ నిర్వహణకు సాంస్కృతిక వేదిక, ఇతర అభివృద్ధి పనుల కోసం 275 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అన్నారు ప్రస్తుతం అందించే ప్రతిపాదనలు ప్రస్తుత భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకంలో వేములవాడ దేవాలయం ఎంపిక కావడం జరిగిందని, ఆ నిధులను సైతం సమర్థవంతంగా వినియోగించుకుంటూ వేములవాడ పట్టణ ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని బస్టాండ్ రాబోయే రైల్వే స్టేషన్ నుంచి దేవాలయానికి వచ్చే కనెక్టివిటీ రోడ్లు ఆధ్యాత్మిక శోభ ఉండేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరగాలని అన్నారు.

మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో ఎక్కడ కూడా ఏ వర్గం ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఎటువంటి కార్యాచరణ చేపట్టవద్దని, మన ప్రాంతంలో కొనసాగుతున్న గంగా జమునా తహసిబ్ అదేవిధంగా కొనసాగేలా చూడాలని అన్నారు అవసరమైన రోడ్లు ప్లాట్ ఫార్మ్ జంక్షన్ సుందరీ కరణ లైట్ల ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు 80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ప్రధాన దేవాలయ అభివృద్ధి 70 కోట్లతో చేపట్టాలని దీనికి సంబంధించి ఆధ్యాత్మికతతో కూడిన ప్రణాళికలు ముందుగా తయారు చేయాలని అన్నారు.

అనంతరం పాత్రికేయులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని అన్నారు రాష్ట్రంలోనే అతిపెద్ద సేవ ఆలయం దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల నిధులను మంజూరు చేసిందని ఆలయ విస్తరణ పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని శృంగేరి పీఠ పెద్దల ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని మొదటి దశలో ఆలయ విస్తరణ శ్రీకారం చు

ఆలయ అభివృద్ధి పనులను శృంగేరి పీఠం పండితులు భక్తుల సూచనల మేరకు చేపట్టి ముందుకు వెళ్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో కిలోమీటర్ పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలపై ఇచ్చిన జీఓ 149 రద్దు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు ఈ సమావేశం లో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి ఆలయ అధికారులు అర్కిటెక్ బృందం ప్రతినిధులు సూర్య నారయణ మూర్తి ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# 20 కోట్ల బీజేపీ సభ్యత్వం ప్రస్తుత లక్ష్యం

- ఇప్పటికే 7 కోట్ల సభ్యత్వం పూర్తి అయ్యింది
- దేశంలో తెలంగాణ, తెలంగాణలో కామారెడ్డి ముందంజలో ఉండాలి
- ఎమ్మెల్యే, ఎంపీ నాయకుల నుండి బూత్ స్థాయి కార్యకర్తల వరకు అందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలి
- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా కామారెడ్డి జిల్లా పర్యటనకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి విచ్చేసిన సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పొట్టి శ్రీరాములు విగ్రహం నుండి జయప్రకాష్ నారాయణ విగ్రహం వరకు గల వ్యాపార సముదాయల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం రాజారెడ్డి గార్డెన్స్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ 20 కోట్ల బీజేపీ సభ్యత్వం ప్రస్తుత లక్ష్యం పార్టీ నాయకత్వం నిర్ణయించిందని ఇప్పటికే 7 కోట్ల సభ్యత్వం పూర్తి అయ్యిందనీ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా సాగుతుందని దేశంలో తెలంగాణ, తెలంగాణలో కామారెడ్డి ముందంజ లో ఉండాలినీ అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ నాయకుల నుండి బూత్ స్థాయి కార్యకర్తల వరకు అందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలనీ సూచించారు. బూత్ కి 200 సభ్యత్వం తప్పని సరి చేయాలని అన్నారు. ప్రతి బూత్ లో గత పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కన్న ఎక్కువ సభ్యత్వం చేయాలనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, నాయకులు మురళీధర్ గౌడ్, ఆలే భాస్కర్, చిన్న రాజులు, రంజిత్ మోహన్, కృష్ణా రెడ్డి, రాంరెడ్డి, రవీందర్ రావు, లక్మారెడ్డి, లింగారావు, మోటూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి విద్యా మందిర్ మైనంపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**పాఠశాలలో సంబరాలు అంబరాన్నంటాయి**

**విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎం.వి. విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ పోలోజు నరేష్ చారి**




దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పువ్వుల పండగ బతుకమ్మ అని ఎం.వి. విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ పోలోజు నరేష్ చారి అన్నారు దేవరకొండ మండలంలోని మైనంపల్లి మెయిన్ రోడ్డు లో ఉన్న ఎంబి విద్యా మందిర్ హై స్కూల్ లో మంగళవారం ఎంగిలిపువ్వు బతుకమ్మ పర్వది నాన్ని పురస్కరించుకొని ముందస్తు పాఠశాలలో చిన్నారులతో అందంగా ముస్తాబు చేసిన బతుకమ్మలను పాఠశాలలో చిన్నారులు ఆడి పాడారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ అండ్ కరెస్పాండెంట్ పోలోజు నరేష్ చారి మా ట్లాడుతూ చిన్నారులు అందంగా ముస్తాబై బతుకమ్మలను పేర్చి తెలంగాణ బతుకమ్మ పాటలతో ఆద్యాంతం పాఠశాలలో సందడి చేశారని తెలిపారు .పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలోనే ఉందని గ్రామీణ ప్రాంతాలలో మరింత బతుకమ్మ పండుగకు అధిక ప్రాధాన్యత ఇస్తారని చిన్న పెద్ద అందరు కలిసి ఒకే వేదికపై ఆడి పాడే పండగ బతుకమ్మ అని అన్నారు కులాలు, మతాలకు అతీతంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారని తెలిపారు చిన్నారులకు సైతం పండగల సంస్కృతిని సాంప్రదాయాలను తెలియజేసే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత హి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రాశి వనంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలో గల 14 వార్డులోని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, మాస్ క్లీనింగ్ డ్రైవ్ లో పాల్గొని కాలనీ లో శుభ్రం చేయడం జరిగినది. చుట్టుపక్కల ఉండే ప్రదేశాలను శుభ్రం ఎప్పటికప్పుడు చేసుకోవాలని గడ్డం ఇందు ప్రియ కోరారు. బయట ఆవరణంలో శుభ్రం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వచ్ఛతాహి సేవలో భాగంగా మంగళవారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ విద్యాసంస్థల పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీ లు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, సానిటరీ ఎస్సై పర్వేజ్, మోమిన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన యువ నాయకుడు


**ఎల్లారెడ్డి ఫాక్ట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్**



నీలగిరి వార్త హైదరాబాద్:

పీసీసీ తెలంగాణ అధ్యక్షులు బొజ్జ మహేష్ కుమార్ గౌడ్ ను ఎల్లారెడ్డి ఫాక్ట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందజేసిన ప్రభుత్వ సాధారణ వైద్యశాల సూపరిండెంట్ ప్రొఫెసర్ రామ్ సింగ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా 17 సంవత్సరాల నుండి వ్యక్తిగతంగా 74 సార్లు రక్తదానం తల సేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేస్తున్నందుకుగాను ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుకు ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని వైద్యశాల సూపరిండెంట్ ప్రొఫెసర్ రామ్ సింగ్, డాక్టర్ ఫరీద,మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బన్సీలాల్ లు సంయుక్తంగా అందజేయడం జరిగింది. రక్తదానానికి సహకరిస్తున్న రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.